


మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర సంపుటి : 01 సంచిక : 42 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు పేజీలు : 12 వెల రూ :7.00

## రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లుతో రక్షణశాఖ ఒప్పందం

రూ. 62,370 కోట్లతో 97 తేజస్ విమానాల కొనుగోలుకు సంబంధించి ఒప్పందం

సమీకరిస్తున్న 97 విమానాల్లో 68 యుద్ధ విమానాలు, 29 ట్విన్ సీటర్లు

2027-28 నుంచి వీటి సేకరణ ప్రారంభమవుతుందని రక్షణ శాఖ వెల్లడి



8లో

## నిప్పులు కక్కిన రైలు.. నింగికెగసిన అగ్ని ప్రైమ్..



8లో

### మెగా డీఎస్సీ

# సూపర్‌హిట్ చేసి చూపించా

మెగా డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

సచివాలయం సమీపంలో ఓ వేడుకలా కార్యక్రమం


ఇకపై ప్రతి ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

150 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేసిన మంత్రి లోకేశ్ బృందానికి అభినందనలు



అమరావతి,(మనసులోమాట)సెప్టెంబర్25: మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టా నని గుర్తు చేశారు. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని అబి , నందిం చారు. అవినీతి ల ేకుం డా.. పారద ర్శకంగా

మిగతా 2



## పన్నుల భారం మరింత తగ్గుతుంది: ప్రధాని మోదీ




దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటంతో ప్రజలపై పన్ను భారం మరింత తగ్గుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం అన్నారు. జీఎస్టీలో సంస్కరణలు నిరంతర ప్రక్రియని చెప్పారు. యుపి అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన తర్వాత సభికులను ఉద్దేశించి మోడీటాట్లాడుతూ... జీఎస్టీలో ఇటీవలి నిర్మాణాత్మక సంస్కరణలు భారతదేశ వృద్ధికి కొత్త రెక్కలు ఇస్తాయని, ప్రజలకు ఎక్కువ పొదుపుకు దారితీస్తాయని పేర్కొన్నారు. 2017లో జీఎస్టీని

మిగతా 2

### శ్రీవారి భక్తులకు

## అత్యాదునిక వసతి గృహం

ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు



2లో

## కెజిబివిల్లో శాశ్వత ఉద్యోగులను నియమించరా..

విచారణకు హాజరవ్వండి

కేంద్ర, రాష్ట్ర అధికారులకు హైకోర్టు ఆదేశం



అమరావతి (మనసులోమాట) సెప్టెంబర్25: కస్తూరిబా గాంధీ బాలికా విద్యాయాలు (కెజిబివిలు) ఏర్పాటు చేసి 20 ఏళ్లు గడుస్తున్నా శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేంద్ర విధానంలో శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకం గురించి ఉందని గుర్తు చేసింది. అయినప్పటికీ ఏడాది కాంట్రాక్ట్ విధానంలో సిబ్బందిని నియమించుకోవాలని రాష్ట్రానికి కేంద్రం సూచన చేసిందని ఆక్షేపించింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వడం లేదని తప్పుపట్టింది. సిబ్బంది నియామకం విషయంలో వివరణ ఇచ్చేందుకు తమ ఎదుట హాజరుకావాలని కేంద్ర మానవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి, పాఠశాల విద్యశాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. విచారణను నవంబర్ 14కి వాయిదా వేస్తూ జస్టిస్ బి.దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మ

మిగతా 2






# నాలుగు నెలల నుండి ఏం చేస్తున్నారు?

**ఆ అధికారులను కాపాడుతున్నారా?**
**ఇది తీవ్రమైన కోర్టు ధిక్కారమని అర్థమవుతోందా**
**మధ్యప్రదేశ్ ప్రభుత్వం, సిబిఐలపై సుప్రీం ఆగ్రహం**
**కస్టడీ మరణాలపై ఇద్దరు పోలీసు అధికారులను అరెస్టు చేయలేదని ఆగ్రహం**



న్యూఢిల్లీ : గతేడాది జులైలో కస్టడీలో వుండగా ఇద్దరు వ్యక్తుల మరణానికి కారణమైన ఇద్దరు పోలీసు అధికారులను అరెస్టు చేయడంలో విఫలమైనందుకు మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, సిబిఐని సుప్రీం కోర్టు గురువారం తీవ్రంగా మందలించింది. మే 15న జారీ చేసిన ఆదేశాలను ఇంతవరకు అమలు చేయక పోవడాన్ని తీవ్రమైన కోర్టు ధిక్కారంగా పరిగణించామని పేర్కొంది. ”నాలుగు నెలలకు పైగా గడిచాయి. కానీ కోర్టు ఆదేశాలు ఇంతవరకు అమలు కాలేదు. అంటే మీరు ఆ అధికారులను కాపాడుతున్నట్లు కనిపిస్తోంది.” అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతుని పిల్లలు దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణ జరిపిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో రాష్ట్ర పోలీసులు ఈ దర్యాప్తులో వాస్తవాలను దాచిపెడుతూ రాజీపడే ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు రావడంతో మధ్యప్రదేశ్ పోలీసుల దర్యాప్తు బాధ్యతలను సిబిఐకి బదలాయిస్తూ కోర్టు, కస్టడీ మరణాలకు కారణమైన పోలీసు అధికారులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నెల రోజులు దాటకుండా ఈ అరెస్టులు జరగాలని పేర్కొంది. కోర్టు ఇంత స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ నిందితులైన అధికారులకు వేతనాలు జారీ చేస్తూనే వుందని పిటిషనర్ తరపు న్యాయవాది పాయోషి రారు వాదించారు. దీనిపై నాగరత్న తీవ్రంగా స్పందించారు. అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ అయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా వేతనాలు మంజూరు చేస్తుందని ప్రశ్నించారు. ఇది స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కారం కిందకే వస్తుందన్నారు. అరెస్టు చేయాల్సిన బాధ్యత సిబిఐదేనని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. దానికి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసిన జస్టిస్ మహదేవన్, ఇంత తీవ్రమైన నేరం జరిగితే రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన మీరు బాధ్యతలను ఎలా వదిలించేసుకుంటారని తీవ్రంగా ప్రశ్నించారు.దానిపై సిబిఐ తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ రాజా థాకరే మాట్లాడుతూ, బుధవారం వారిద్దరినీ సస్పెండ్ చేశామని కోర్టుకు తెలియజేశారు. వారి ఆచూకీ తెలియజేసిన వారికి ఒక్కొక్కరికీ రూ.2లక్షలు నగదును కూడా ప్రకటించామన్నారు. నిన్నే ఎందుకు చేశారు? ఏప్రిల్ నుండి వారు పరారీలో వున్నారని మీరు చెబుతున్నారు. అంటే అర్థం ఏమిటి? మీ ప్రయత్నాలన్నీ కేవలం కంటి తుడుపు చర్యలే అని న్యాయమూర్తులు తీవ్రంగా వ్యాఖ్యానించారు. తక్షణమే వారి ఆచూకీని కనుగొనేందుకు రాష్ట్ర డిజిపిని కలవాల్సిందిగా సిబిఐని ఆదేశించింది. ఆ పోలీసు అధికారులు ఇండోర్‌లో ఒక సెషన్స్ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పారు. దానిపై జస్టిస్ మహదేవన్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 'మీరు వారిని కాపాడుతున్నారు. సుప్రీం ఆదేశాలకు వ్యతిరేకంగా ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసే ధైర్యం వారికి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన అభ్యర్థనల మేరకు ఈ నెల 26కి కేసును కోర్టు వాయిదా వేసింది.

---

# మెగా డీఎస్సీ సూపర్‌హిట్ చేసి చూపించా

**మొదటి పేజీ తరువాయి**

డీఎ స్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేప ట్టామని వెల్లడించారు. బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నానన్నారు. రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీ పెట్టి 1,96,619 ఉద్యోగాలిచ్చామని పేర్కొన్నారు. ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరని మండిపడ్డారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు.. కానీ, ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేశ్ టీంను అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వెల్లడించారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చి... ధరలు తగ్గించారని అన్నారు.పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది... కానీ తెదేపా ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చామని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్- టీచరు మీటింగులు నిర్వహిస్తున్నాం.. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని అన్నారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా... ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. నారా లోకేశ్.. నో బ్యాగ్ డే విధానం తెచ్చారని ఇది వినూత్నంగా ఉందన్నారు. ఈసారి స్కూళు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం.. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు... ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని వెల్లడించారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేశ్ ఛాలెంజ్‌గా తీసుకున్నారన్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

## పన్నుల భారం మరింత తగ్గుతుంది: ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి**

అమలు చేయడం ద్వారా ప్రభుత్వం పరోక్ష పన్ను విధానంలో సంస్కరణలను ప్రవేశపెట్టిందని, ఇది ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని, ఆ తర్వాత ఈ ఏడాది సెప్టెంబర్‌లో మరిన్ని సంస్కరణలు చేపట్టిందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.2014 కంటే ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను దాచడానికి హస్తం పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. నిజం ఏమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ట్యాక్సుల ద్వారా లూటీ జరిగిందన్నారు. లూటీ చేసిన ధనంలో నుంచి కూడా దోపిడీ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మాత్రం దేశ ప్రజల ఆదాయం, పొదుపులను పెంచామన్నారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ సర్కార్ ఉన్నప్పుడు కేవలం 2 లక్షల వరకు మాత్రమే ఆదాయ పన్ను మాఫీ ఉండేదన్నారు. కేవలం 2 లక్షల వరకు మాత్రమే, కానీ ఇప్పుడు 12 లక్షల వరకు ఆదాయం ఉంటే ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేదని వివరించారు. నేను మీకు ఒకటి చెప్పదలచుకున్నాను. సంస్కరణల విషయంలో మేం ఇక్కడే ఆగిపోమని ప్రధాని పేర్కొన్నారు.

---

శ్రీవారి భక్తులకు

## అత్యాదునిక వసతి గృహం



తిరుమల(మనసులోమాట)సెప్టెంబర్25: శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం తిరుమలలో మరో అత్యాధునిక వసతి గృహం అందుబాటులోకి వచ్చింది. భక్తుల సౌలభ్యం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం రూ.102 కోట్లు వెచ్చించి వేంకటాద్రి నిలయం యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ%-%5)ను నిర్మించింది. ఈ వసతి సముదాయాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అధికారులు పాల్గొన్నారు.

ఒకేసారి 4 వేల మందికి వసతి..

వేంకటాద్రి వసతి సముదాయంలో ఒకేసారి 4 వేల మందికి వసతి సౌకర్యం కల్పించవచ్చు. ఇందులో 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, ఒకేసారి 1400 మంది భోజనం చేసేందుకు వీలుగా రెండు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. భక్తులకు 24 గంటలూ వేడి నీటి సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఒకేసారి 80 మంది తలనీలాలు సమర్పించేందుకు అనువుగా ప్రాంగణంలో కల్యాణకట్టను ఏర్పాటు చేశారు. భక్తులకు వీలుగా ఈభవనం

---

కెజిబివిల్లో శాశ్వత

## ఉద్యోగులను నియమించరా..

**మొదటి పేజీ తరువాయి**

ధర్మాసనం గురువారం నిర్ణయం తీసుకుంది. ఇదే కేసులో పిటిషనర్లు వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను సింగిల్ జడ్జి విచారణ చేయవచ్చునని వెల్లడించింది. కెజిబివిల్లో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు(పిజిటిలు)గా చేస్తున్న తమను చట్ట వ్యతిరేకంగా తొలగించారంటూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి అనుమతించారు. పిటిషనర్లను ఉద్యోగాలలో నుంచి తొలగించడం చెల్లదని, వాళ్లను కొనసాగించాలని ఆదేశించారు. దీనిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన అప్పీల్‌ను డివిజన్ బెంచ్ విచారిస్తోంది. అధికారులు హాజరు కావాలని ఆదేశించింది.

---

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు: సుప్రీం కోర్టు

**మొదటి పేజీ తరువాయి**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది.2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రైబ్యునల్.. నెలకు రూ.3000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. అయితే ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది.

అయితే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది.గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

---

## 21 వాటర్ ప్లాంట్లు సీజ్ -



గుంటూరు (మనసులోమాట)సెప్టెంబర్25: కలుషిత తాగు నీటిని సరఫరా చేస్తున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను గుంటూరు నగరపాలక సంస్థ సీజ్ చేసింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా కేసులు నమోదతున్న నేపథ్యంలో నగరంలోని 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేస్తున్న తాగు నీటి నమూనాలను మంగళగిరిలోని ఐపిఎంపిహెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ పిహెచ్ లాబరేటరీలో పరీక్షించారు.

---

## పురాతన ప్రాజెక్టులకు కేటాయింపులు ఎలా వద్దంటారు?

అమరావతి,.(మనసులోమాట)సెప్టెంబర్25: బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట గురువారం కృష్ణా జల వివాదాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ తుది వాదనలు వినిపించింది. ఛైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామమోహన్‌రెడ్డి, జస్టిస్ తాలపత్రల ఎదుట రాష్ట్ర సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఆ వాదనలు ఇలా ఉన్నాయి. ఎప్పుడో బ్రిటిష్ హయాంలోనే కృష్ణా డెల్టా వ్యవస్థ ఏర్పడింది. 1850లోనే మొదట అక్కడ ఆనకట్ట నిర్మించారు. ఆ రోజుల్లో కరవు వచ్చి కృష్ణా, గుంటూరు ప్రాంతాల్లో 2 లక్షల మంది చనిపోయారు. అదే సమయంలో సముద్రంలోకి జలాలు వృథాగా పోతున్న పరిస్థితులు చూసి బ్యారేజి నిర్మించారు. తర్వాత ప్రకాశం బ్యారేజి నిర్మించారు కేసీ కాలువకు కూడా బ్రిటిష్ హయాంలోనే మైసూరు, మద్రాస్ ప్రెసిడెన్సీల మధ్య ఒప్పందం కుదిరి నీళ్లు ఇచ్చారు. ఈ వ్యవస్థ వల్ల ఆ ప్రాంతంలో ప్రజల జీవితాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. రాయలసీమలోని అనంతపురం కరవు జిల్లా. పెన్నా నది పరీవాహకాన్ని రెండో కరవు ప్రాంతంగా గుర్తించారు. అలాంటి ప్రాంతానికి నీళ్లు ఇవ్వవద్దని తెలంగాణ వాదిస్తోంది. ఇది ఎలా సబబు? నాగార్జున సాగర్ ప్రాజెక్టు సైతం అప్పటి ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు సంయుక్తంగా మాట్లాడుకుని నిర్మించాయి. ఇప్పుడు సాగర్ కుడి కాలువకు నీళ్లు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ ఎలా అంటుంది? అప్పట్లోనే ఇతర పరీవాహక ప్రాంతాలకు నీళ్లు మళ్లించిన పరిస్థితులు ఉండగా ఇప్పుడు ఎలా కాదంటారు ఏ ట్రైబ్యునళ్లు లేకముందు అప్పటి పరిస్థితులు, అవసరాల ప్రకారం ప్రాజెక్టులు నిర్మిస్తూ వెళ్లారు. వాటి నీటి కేటాయింపులకు ట్రైబ్యునళ్లు రక్షణ కల్పించాయి. ఇప్పుడు వాటికి కేటాయింపులు వద్దంటే ఎలా? బచావత్ ట్రైబ్యునల్, బ్రిజేష్ ట్రైబ్యునల్ సైతం ఇతర పరీవాహక ప్రాంతాలకు నీటి మళ్లింపును సమర్థించాయి తెలంగాణ రాష్ట్రం 2014 ముందు విషయాలు మరచిపోవాలంటోంది. ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న 811 టీఎంసీలు పంచేయాలని డిమాండ్ చేస్తోంది. 2014 రాష్ట్ర విభజన చట్టం నీటి కేటాయింపులకు రక్షణ కల్పించింది. బ్రిజేష్ ట్రైబ్యునల్ సైతం బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను తిరగదోడలేదు. వాటికి రక్షణ కల్పించింది. ఏ చట్టాన్ని తీసుకున్నా ఆ కేటాయింపులను తిరగదోడే పరిస్థితి లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించి 2023 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ ట్రైబ్యునల్‌కు అదనపు మార్గదర్శకాలు ఇచ్చింది. దానిపై మేం సుప్రీంకోర్టును ఆశ్రయించాం. వారి తీర్పు ప్రకారమే ట్రైబ్యునల్ తుది నిర్ణయాలు ఆధారపడి ఉండాలి. రెండు రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల. మొదటి కృష్ణా ట్రైబ్యునల్ ప్రకారం వీటి కేటాయింపులు ఎన్ బ్లాక్. గంపగుత్తగా వాటిని ఎక్కడైనా వాడుకోవచ్చు. అదే సమయంలో ప్రాజెక్టులవారీ కేటాయింపులు ఉన్నాయి. వాటిని మార్చలేం. బచావత్ ట్రైబ్యునల్ క్లాజు 17 ప్రకారం.. అవార్డును మార్చాలంటే పరస్పర ఒప్పందం అవసరం. లేదా పార్లమెంటు చట్టం ద్వారా మార్చాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం క్లాజు 89 ప్రకారం రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పు ఉండకూడదు. అలాంటి చట్టాన్ని ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా మార్చగలదా? నీటి పంపకాలకు అదనపు మార్గదర్శకాల నోటిఫికేషన్ ఎలా చెల్లుబాటు అవుతుం అంతరరాష్ట్ర నదీ జలాల చట్టం సెక్షన్ 14 ప్రకారం, బచావత్ ట్రైబ్యునల్, బ్రిజేష్ ట్రైబ్యునల్, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కూడా ఒకసారి నీటి కేటాయింపులను మళ్లీ మార్చడానికి లేదు. చట్టాలను అతిక్రమించి ఉన్న కేటాయింపుల్లో మార్పులు సాధ్యమా? అనంతరం తదుపరి విచారణను ట్రైబ్యునల్ అక్టోబరు 29కి వాయిదా వేసింది. అక్టోబరు 31 వరకు ఆంధ్రప్రదేశ్ వాదనలు వింటామని పేర్కొంది.

### నెల్లూరు చిన్నారుల
## అదృశ్యం విషాదాంతం



నెల్లూరు: ఉయ్యాలపల్లి చిన్నారుల అదృశ్యం ఘటన.. విషాదాంతం అయ్యింది. కనిపించకుండా పోయిన ఇద్దరు చిన్నారులు మృతదేహాలుగా కనిపించడంతో ఆ తల్లులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ పరిణామంతో.. మిస్సింగ్ కేసును మిస్టరీ డెత్ కేసుగా మార్చిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ఉయ్యాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు విష్ణువర్ధన్, శ్రవణ్‌లు బుధవారం మధ్యాహ్నం ఇంటి బయట ఆడుకుంటూ.. కనిపించకుండా పోయారు. ఈ క్రమంలో తల్లిదండ్రుల ఫిర్యాదులతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేపట్టారు. ఆడుకుంటూ అడవిలోకి వెళ్లి ఉంటారనే స్థానికులు చెప్పడంతో డ్రోన్, డాగ్ స్క్వాడ్ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే.గురువారం విష్ణువర్ధన్ మృతదేహం చెరువులో తేలియాడుతూ కనిపించింది. దీంతో అధికారులు ఈతగాళ్ల సాయంతో బయటకు తీశారు. ఆపై అనుమానంతో కొంత నీటిని బయటకు తోడేయడంతో శ్రవణ్ మృతదేహం కూడా బయటపడింది. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఏయూలో బీఎడ్ విద్యార్థి మృతి

**ఏయూ డిస్పెన్సరీ అంబులెన్స్ లో పరికరాలు లేవు**
**డిస్పెన్సరీలో మందులు ఉండవు**
**ఆందోళనకు దిగిన విద్యార్థులు,**
**వీసీ రాజీనామా చేయాలని డిమాండ్**





విశాఖపట్నం (మన సులోమాట) సెప్టెంబర్25: ఏ యూలో శాతవా హన వసతి గృహం లో ఉంటున్న బీఎడ్ విద్యార్థి వి. వెంకట సాయి మణికంఠ గురు వారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. ఉదయం తన గదిలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపో యాడు. గమనించిన తోటి విద్యార్థులు ఆయనను పైకి లేపారు. తనకు ఆక్సిజన్ అందటం లేదని వెంటనే ఆక్సిజన్ అందించాలని వెంకటసాయి కోరినట్లు విద్యార్థులు చెప్పారు. ఏయూ డిస్పెన్సరీకి ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చిందని అయితే అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేదని డ్రైవర్ తప్ప ఇతర సిబ్బంది ఎవరూ లేరన్నారు. వెంకటసాయిని అదే అంబులెన్సులో కేజీహెచ్‌కి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై విద్యార్థులు ధర్నా చేపట్టారు. డిస్పెన్సరీలో మందులు లేవని, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై బాధ్యత వహిస్తూ వీసీ జీపీ రాజశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## అక్రమాలపై క్యూఆర్‌కోడ్ అస్త్రం

నెల్లూరు (మన సులోమాట) సెప్టెంబర్25: దుకాణం వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ నిత్యావసర సరకులను పారదర్శకంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అక్రమాలను అరికట్టేందుకు రేషన్ దుకాణాలపై క్యూఆర్ కోడ్‌తో నిఘా పెట్టింది. ఇప్పటికే దుకాణాల్లో వీటిని ఏర్పాటుచేశారు.అభిప్రాయాల సేకరణప్రతి రేషన్ దుకాణంలో కనీసం వంద నుంచి 150 మంది కార్డుదారులు అభిప్రాయాలు వెల్లడించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. వీటి ఆధారంగా అధికారులు చర్యలు తీసుకుంటారు. కొన్నిచోట్ల తూకంలో తేడాలు వస్తున్నాయి. 60 ఏళ్లు దాటిన వారికి ఇళ్ల వద్దకే సరకులు అందించాల్సి ఉన్నా కొందరు ఇవ్వడం లేదు. మరికొందరు అధిక ధరలు వసూలుచేస్తున్నారు. ఇటువంటి వారిపై ఆయా దుకాణాల వద్ద ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

ప్రతి దుకాణంలో ఏర్పాటు

జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణం వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించాం. ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలి. పారదర్శకంగా ప్రతిఒక్కరికీ సరకులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.విజయకుమార్, డీఎస్వో అయిదు ప్రశ్నలుచరవాణి ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే అయిదు ప్రశ్నలు తెరపై కనిపిస్తాయి. వీటికి అవును, కాదు అనే సమాధానాలు ఇస్తే సరిపోతుంది. 1. మీరు ఈ నెల సరకులు తీసుకున్నారా..2. మీకు అందిన సరకులపై సంతృప్తిగా ఉన్నారా3. డీలరు సరైన తూకంలో సరకులు అందించారా4. డీలరు మీతో మర్యాదగా వ్యవహరించారా5. మీ నుంచి అధికంగా డబ్బులు వసూలు చేశారా జిల్లాలో చౌకదుకాణాలు: 1513 కార్డులు: 7,21,524 స్మార్ట్‌కార్డులు: 7,10,990 లబ్ధిదారులు: 20,04,581

# నాలుగోరోజు ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

విజయవాడ (మనసులోమాట)సెప్టెంబర్25:ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంవద్ద దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు ఉత్సవాల నాలుగో రోజు అమ్మవారు కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ క్రమంలో ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారుదీంతో అమ్మవారి దర్శనం కోసం వేలాదిగా భక్తులు బారులు తీరారు. ఉదయం 11 గంటల వరకే దాదాపు 50,000 మందికిపైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఎక్కడా అసౌకర్యం లేకుండా, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు క్యూ లైన్‌లో శాశ్వత షెడ్లు ఏర్పాటు చేశారు. వాటర్ బాటిళ్లు, పాలు, మజ్జిగ ప్యాకెట్లు వితరణ చేస్తున్న వాలంటీర్లు ప్రతీ పాయింట్ దగ్గర పనిచేస్తున్నారు. భక్తుల కోసం మెడికల్ టీమ్స్, డాక్టర్లు, పారామెడిక్స్ సిబ్బంది కూడా విధుల్లో నిమగ్నమయ్యారు.వాహనాల పార్కింగ్ నుంచి దర్శనం వరకూ భక్తులకు సహాయక బృందాలు సేవలందిస్తున్నాయి. ఈ క్రమంలో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విశేష అలంకార దర్శనం కోసం అనేక ప్రాంతాల నుంచి భక్తులు విజయవాడకు తరలివస్తున్నారు. ప్రతిరోజూ అమ్మవారు ఓ విశిష్ట రూపంలో దర్శనమిస్తుండటంతో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.



# టమోటాను మేమే కొనుగోలు చేస్తాం.

**.- జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్ర కుమార్**

అనంతపురం,(మన సులోమాట) సెప్టెంబర్25: మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో టమోటా కొనుగోలు చేస్తామని ఆ శాఖ ఏడీ రాఘవేంద్ర కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులు టమోటా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారని తెలిపారు. ఈ మేరకు బుధవారం రాప్తాడు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో టమోటా కొనుగోలు చేపట్టామని తెలిపారు. కిలో రూ.20తో కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వాటిని వైజాగ్‌లోని రైతుబజారుకు తరలించామని అన్నారు. ప్రస్తుతం అక్కడ ధరలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడి నుంచి కొనుగోలు తరిస్తున్నామని తెలిపారు. దీని వలన ఇక్కడి రైతులకు లాభం



చేకూరడంతోపాటు..ఎగుమతి ప్రాంతాల్లోని ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు.

# హిందూపురంలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేయండి..




**- మంత్రి కొండపల్లికి ఎమ్మెల్యే బాలకృష్ణ వినతి**

హిందూపురం,(మన సులోమాట) సెప్టెంబర్25: హిందూపురం నియోజకవర్గంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ హబ్ ఏర్పాటు చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాసులును ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకోరారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లిని ఆయన చాంబర్‌లో ఎమ్మెల్యే కలిశారు. తన నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సినంత భూమి ఉందని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 75 కి.మీ. దూరంలో, చిలమత్తూరువద్ద పరిశ్రమల ఏర్పాటుకు అనువైన భూమి ఉందని తెలిపారు.చిలమత్తూరు మండల పరిధిలో రెండు జాతీయ రహదారులు ఉన్నాయని, రాజధాని అమరావతికి గ్రీన్‌ఫిల్డ్ హైవేని నిర్మిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటైతే జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

మండపేట : మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. గురువారం మండపేట టౌన్ హాల్ 23, 24వార్డులలో స్వస్థనారీ స్వశక్త్ అభియాన్ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ప్రతి కుటుంబంలో మహిళ పాత్ర చాలా ముఖ్యమైనదని 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకోవాలన్నారు. దానివల్ల ఏదైనా ప్రమాదకరమైన సమస్య ఉంటే ముందుగానే వైద్యం చేసుకుని ఆరోగ్యంగా ఉండొచ్చని రాణి తెలిపారు. పి.ఎం.పి వైద్యులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక రోగులకు టీబీ, హెచ్ఐవి రోగులకు మందులు ఉచితంగా ప్రభుత్వ ఇస్తుందని, ప్రతిఒక్కరూ డెలివరీలు ప్రబుత్వ ఆసుపత్రిలో పోసుకోవాలని అంగన్ వాడీ లద్వారా బలమైన పౌష్టికాహారం ఇస్తున్నారని తల్లిబిడ్డలకు వాక్సిన్



వేస్తున్నారని ఆబా కార్డులు చేయించుకోవాలని 5 లక్షలవరకు ఉచిత భీమావైద్యం పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డుఇంచార్జ్ లు బొడ్డురామకృష్ణ, ముక్కా దాలయ్య, జొన్నపల్లి సత్తి బాబు, కాళ్ల ఆనంద్ ఆశావర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ వినియోగంతో సొమ్ము ఆదా



ఆలమూరు(మనసులోమాట) సెప్టెంబర్25: సోలార్ విద్యుత్తుతో వినియోగ దారుల కు సొమ్ము ఆదా అవుతుందని ట్రాన్స్‌కో మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీధర్ అన్నారు. జొన్నాడ స్థానిక చెరువు గట్టు మీద ఉన్న కళ్యాణ మండపంలో గురువారం వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించేందుకు కర పత్రాలను ఆయన పంపిణీ చేసి వివరించారు. ఇందులో ముఖ్యంగా ఎస్సి, ఎస్టి సామాజిక వర్గాలకు చెందినవారు 200 యూనిట్ల లోపు గృహ అవసరాలకు వాడుతున్నట్లయితే వారికి ఉచితంగా సోలార్ విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. వారి యొక్క ఆర్‌సిసి బిల్డింగ్‌పై 200 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కేటాయి ంచ గలిగితే, వారికి ప్రభుత్వం నెలనెలా రూ.200 అద్దెతో 25 ఏళ్ల పాటు అందజేస్తుందని అన్నారు. అలాగే ఇతర సామాజిక వర్గాల వారి ఇంటికి సోలార్ వేసు కునే విధంగా ప్రభుత్వం రాయితీ కల్పిస్తుం దన్నారు. ఇక్కడ ఒక కిలోవాటు సోలార్ విద్యుత్ ప్యానల్స్‌కి రూ.70 వేలు ఖర్చు అవుతుం దన్నారు. దీనికి రూ.30వేలు రాయితీని, 2 కిలోవాట్ల సోలార్ విద్యుత్ కోసం రూ.1.40 లక్షలు ఖర్చు కాగా, రూ.60 వేలు రాయితీని, ఇలా బహుళ ప్రయో జనాలు ఉన్నాయన్నారు. ప్రతి లబ్ధిదారుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియో గదా రులు సోలార్ సిస్టంను ఇంటికి వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన స్థానిక ప్రజాప్రతి నిధులను కోరారు. ఈ సోలార్ విద్యుత్ పై గ్రామా లలో ప్రజలకు అవగాహన పెంచేందుకు తమ సిబ్బ ందితో ఇంటింటికీ ప్రచారం చేయించి అవగా హన కల్పిస్తున్నామని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ట్రాన్స్‌కో కార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని డిఇ శ్రీధర్ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, కూటమి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఎఇ దుర్గాప్రసాద్, ఎల్ఐకెవివిఎస్. నాయు డు, వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరులో వైద్య క్యాంపు



-బి.ముసునూరు (ఏలూరు) (మన సులోమాట) సెప్టెంబర్25: : రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది డ్రైవ్ నిర్వహించడం చాలా ఆనందదాయకమని సొసైటీ చైర్మన్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి గణేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపవరం గ్రామ సచివాలయం నందు స్వస్తి నారి బి శ్రీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు షకీలా ఇవాంజీలిన్ మరియు అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య క్యాంపును నిర్వహించారు. ముఖ్యంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంపై అవగాహన మరియు గ్రామంలో అనారోగ్యం బారిన పడిన వారికి వైద్య సలహాలు, ఉచితంగా మందులు పంపిణీ

### రేషన్ డీలర్లకు ఈపాం
## మిషన్లు పంపిణీ చేసిన ఆర్డీఓ



రామచంద్రపురం (మనసులోమాట) సెప్టెంబర్25: రామచంద్రపురం డివిజన్ పరిధిలో ఉన్న రేషన్ షాప్ డీలర్లకు కొత్త డిజిటలైజ్డ్, క్యూఆర్ కోడ్ స్కానర్ తో ఉన్న ఈపాస్ మిషన్లను రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆధునిక పరిజ్ఞానంతో తయారైన మిషన్లను జాగ్రత్తగా ఉపయోగించుకో వాలని, డీలర్లకు సూచించారు. ఈ మిషన్ల ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతుంది అని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసీల్దార్ మృత్యుంజయరావు, రాయవరం తాసిల్దార్ ఐపీ శెట్టి, సివిల్ సప్లై అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ముసునూరు మండల పరిషత్
## అభివృద్ధి అధికారిగా ఏసుబాబు

-బి.ముసునూరు (ఏలూరు) (మన సులోమాట) సెప్టెంబర్25: మండల కేంద్రమైన ముసునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి ఏసుబాబు బాధ్యతలు చేపట్టారు. ఈయన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం నందు ఇ పి ఆర్ డి గా బాధ్యతలు స్వీకరిస్తూ, ప్రమోషన్ లో భాగంగా ముసునూరు మండలం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన బసవరాజు అచ్యుత సత్యనారాయణ ఈఒపిఆర్డి తమ బాధ్యతల్లో భాగంగా విధి నిర్వహణలో పాల్గొన్నారు.అలాగే ఎం పి డి ఓ ఏసు బాబు మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాల్లో ఎటువంటి పారిశుద్ధ్య ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, వీధిలైట్లు, మరియు అభివృద్ధి పనులు చేపట్టటం లో అధికారులను, రాజకీయ నాయకులను సమన్వం చేసుకుంటూ అభివృద్ధి వైపు

## ఘనంగా సత్తిబాబు జన్మదిన వేడుకలు

ఆలమూరు(మన సులోమాట) సెప్టెంబర్25: తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఈదల సత్యనారాయణ (సత్తిబాబు) జన్మదిన వేడుకలు వివిధ గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం సత్తిబాబుకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నేతలు, మండల అధికారులు, ఉద్యోగులు సత్తిబాబును కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ కేత రాంబాబు, నాయకులు సలాది నాగేశ్వరరావు, ఈదల నల్ల బాబు, రామానుజునుల శేషగిరిరావు, మానేపల్లి శ్రీనివాస్, కొమ్ము నారాయుడు, కొత్తపల్లి నగేష్, గుత్తుల నాగేశ్వరరావు, వెత్సా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మంత్రి సమాధానంతో అసంతృప్తి.. మండలి నుంచి బొత్స వాకౌట్



అమరావతి, (మనసులోమాట) సెప్టెంబర్25: ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు.అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు.ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# వివిధ అంశాలపై ఎమ్మెల్యేల ప్రశ్నలు.. మంత్రుల సమాధానం



అమరావతి,(మనసులోమాట) సెప్టెంబర్25: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరో రోజుకు చేరుకున్నాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తాలను చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. షిప్ బిల్డింగ్ యూనిట్, ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీకి శాశ్వత భవనాలు నిర్మాణం, మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ, బొబ్బిలిలో గ్రోత్ సెంటర్‌లో అవకతవకలపై ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల మంత్రులు సమాధానం ఇచ్చారు.అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు.ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

### భక్తిశ్రద్ధలతో

# సిరిమాను తరలింపు

**సిరిమాను వృక్షం స్వాగత సంబరంలో భక్తజనం**



విజయనగరం కంటోన్మెంట్/గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం పైడితల్లి ఉత్సవాల్లో భాగంగా సిరిమాను, ఇరుసు మానుల తరలింపు బుధవారం వేడుకగా జరిగింది. ఈ ఏడాది వృక్షాలను గంట్యాడ మండలం కొండతామరాపల్లిలో గుర్తించారు. బుధవారం ఉదయం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, మాజీ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రావణి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, ఆలయ ఈవో శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, పైడిమాంబ దీక్షాధారులు, వేల మంది భక్తుల నడుమ భూమి నుంచి వేరు చేశారు. తొలుత వేదపండితుల పూజల అనంతరం గొడ్డళ్లతో నరికారు. ఈ సందర్భంగా పైడిమాంబ నినాదాలతో ఆ ప్రాంగణం మారుమోగింది. ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

**వృక్షానికి గాట్లు పెడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**దారిపొడవునా అమ్మ సేవలో..**

సిరిమానును తామరాపల్లి, కొర్లాం, గంట్యాడ, నరవ, రామవరం మీదుగా హుకుంపేట తరలించారు. ఈక్రమంలో దారిపొడవునా భక్తులు పూజలు చేశారు. పైడిమాంబ దీక్షాధారులు, హుకుంపేట వాసులు, వివిధ శాఖల అధికారులు వెంట నడిచారు. ఆర్డీవో డి.కీర్తి, డీఎఫ్‌వో కొండలరావు, డీఎస్పీ గోవిందరావు, గంట్యాడ తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, ఇన్‌ఛార్జి ఎండీవో బి.రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. తరలింపులో భాగంగా రామవరం సమీపంలో స్వల్ప ఆటంకం ఏర్పడింది. బండి చక్రం విరిగిపోవడంతో మరోదాన్ని ఏర్పాటు చేశారు.



# అంబరాన్నంటిన సంబరాలు

**భక్తజనంతో కిటకిటలాడిన పాలకొండ**



పాలకొండ, : దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం పాలకొండలో కోటదుర్గమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వీధులకు చెందిన భక్తులు ముర్రాటలు, ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సామూహిక సంబరాలు నిర్వహించారు. అమ్మవారి వేషధార ణాలు, కోలాటాలు, డప్పువాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బంధువులు, స్నేహితులు దూర ప్రాంతాల నుంచి రావడంతో పాలకొండ కిక్కిరిసింది. పట్టణంలో కోటదుర్గమ్మ నామస్మరణ మార్మోగిందికాశీ అన్నపూర్ణేశ్వరిదేవిగా కోటదుర్గమ్మఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం కోటదుర్గమ్మ బుధవారం కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ప్రధాన అర్చకుడు డి.లక్ష్మీ ప్రసాదశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, పుష్పాభిషేకాలు నిర్వహించారు. మరోవైపు విజయనగరం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, ఒడిశా రాష్ట్రం నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో క్యూలైన్లన్నీ కిక్కిరిశాయి. గంటల కొద్దీ నిరీక్షించిన తర్వాత వారు కోట దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో కొందరు మహిళలు కుంకుమ పూజలు చేపట్టారు. ఈవో వీవీ సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పోటీలో గెలవండి.. ప్రధానిని కలవండి

నరసరావుపేట, :దేశాభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించాలని ఉందా? ప్రపంచంలో మన దేశాన్ని అజేయంగా నిలిపేందుకు మీ వద్ద ఉత్తమ ఆలోచనలు ఉన్నాయా? నాయకత్వ లక్షణాలతో జాతీయ స్థాయిలో మెరవాలని ఉందా? అయితే ఇంకెందుకు ఆలస్యం. కేంద్రం కల్పిస్తున్న క్విజ్ పోటీని సద్వినియోగం చేసుకోండి.

పోటీ : వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్

లక్ష్యం : భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం. భారతదేశం సాధిస్తున్న ప్రగతిపై తమ విజ్ఞానాన్ని యువత ప్రదర్శించి నాయకత్వ లక్షణాల్ని పెంపొందించుకోవడం.ఎవరు అర్హులు : భారత పౌరులై 2025 సెప్టెంబరు ఒకటి నాటికి 15 నుంచి 29 ఏళ్లలోపు వారు.

రిజిస్ట్రేషన్ : మై భారత్ వెబ్‌సైట్‌లో..


ప్రశ్నలు : మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రస్తావించిన అంశాలు, 2014 నుంచి దేశం సాధించిన ప్రగతి, విజయాలు తదితరాలు. దేశ స్థాయిలో 10 వేల మందిని ఎంపిక చేసి బహుమతులు అందించనున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన వారిని ప్రభుత్వ ఖర్చులతో దిల్లీకి తీసుకెళ్తారు. ప్రధాన మంత్రితో దేశాభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించే అవకాశం కల్పిస్తారు.

రిజిస్ట్రేషన్‌కు చివరి గడువు : అక్టోబరు 15

ప్రోత్సాహకాలు : క్విజ్‌లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చే జాతీయ స్థాయిలో మొదటి వంద స్థానాల్లో నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున అందజేస్తారు.వికసిత్ భారత్ క్విజ్ పోటీలో జిల్లా యువత పాల్గొని సత్తా చాటాలని మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా గుంటూరు జిల్లా ఉపసంచాలకురాలు కిరణ్మయి కోరారు.

# అటవీ శాఖలో అవినీతి..!

ఆత్మకూరు,,(మనసులోమాట) సెప్టెంబర్25: ఏపీలోనే సంచలనంగా మారిన అటవీశాఖ రిటైర్డు ఉద్యోగి చాంద్‌బాషా చేసిన అక్రమాలను పరిశీలిస్తే ఆశాఖలో అవినీతి హెచ్చుమీరినట్లు తెలుస్తోంది. ఈ అవకతవకల్లో కింది స్థాయి ఎఫ్‌బీఓల నుంచి ఐఎఫ్‌ఎస్ అధికారుల వరకు అడుగడుగున వారి పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా పరిగణించిన అటవీశాఖ ఉన్నతాధికారులు ఈ ఏడాది మే 19న ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారు. వీరు చేపట్టిన విచారణలో రూ.7.5కోట్ల వరకు అక్రమాలు వెలుగుచూసినట్లు తెలిసింది. అయితే వాటికి సంబంధించి పూర్తిస్థాయిలో ఆధారాలు లభించకుండా చాంద్‌బాషా ఎక్కడికక్కడ తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.దీంతో విచారణ బృందం అధికారులు సైతం తలలు పట్టుకుని తాము పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయలేమంటూ చేతులెత్తేసినట్లు సమాచారం. ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా పని చేసి గత ఏడాది జూలై నెలలో పదవీవిరమణ పొందిన చాంద్‌బాషా చేసిన అక్రమాల్లో ప్రధానంగా చెక్‌పోస్టుల నుంచి వచ్చిన సొమ్మును ఆంధ్రప్రదేశ్ టైగర్ కన్జర్వేషన్ ఫండ్ (ఏపీటీసీఎఫ్), ఫారెస్టు డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎఫ్‌డీఏ) తదితర సంస్థలకు చెక్కులను ఆర్టీజీఎస్ ద్వారా బదిలీ చేసినప్పుడు మాత్రమే చేతివాటం ప్రదర్శించి ఆ చెక్కులను దారిమళ్లించినట్లు తొలుత అధికారులు గుర్తించారు. ఈ లెక్కన జూన్ 21వ తేదీ వరకు జరిగిన విచారణలో రూ.4.37కోట్ల వరకు నిధులు స్వాహా చేసినట్లు నిర్ధారించారు. ఆ తర్వాత కూడా చేపట్టిన విచారణలో చాంద్‌బాషా అటవీశాఖలోని వివిధ పథకాలకు సంబంధించి నిధుల విషయంలో కూడా గోల్‌మాల్ జరిగి మరో రూ.3కోట్లకు పైగా అక్రమాలు వెలుగుచూసినట్లు తెలిసింది. కింది స్థాయి అటవీ సిబ్బంది మొదలుకుని కొందరు రేంజర్లను కూడా భాగస్వాముల్ని చేసి నిధులను దారిమళ్లించినట్లు సమాచారంఅటవీ శాఖ పరిపాలనలో పలు పథకాలను అమలు చేస్తుంటారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కాంపన్సేటరీ ఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (ఏపీసీఏఎంపీఏ) పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తారు. అటవీ భూమి, పర్యావరణ వ్యవస్థ సేవలు నష్టపోయినట్లయితే పరిహారం ద్వారా



అటవీకరణను పెంచడం, సహజ పునరుత్పత్తి సహాయంతో అడవుల నాణ్యతను మెరుగుపర్చడం, జీవ వైవిధ్యాన్ని సుసంపన్నం చేయడం, వన్యప్రాణుల అవాసాలను మెరుగుపర్చడం, అటవీ అగ్ని నియంత్రణ, అటవీ రక్షణ, నేల, నీటి సంరక్షణ కోసం ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేస్తారు. ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే 48 వీఎస్‌ఎస్ కమిటీలను ఏర్పాటు చేసి వీటి ద్వారానే అడవుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు, నీటికుంటలు, పూడిక తీత పనులు, మొక్కలు నాటడం, అడవుల్లో విత్తనాలు చల్లించడం తదితర పనులను చేపడతారు. అయితే ఈ పథకాలకు సంబంధించి కేటాయించిన నిధుల వినియోగంలో కూడా చాంద్‌బాషా గోల్‌మాల్ చేసినట్లు తెలిసింఅటవీ శాఖ పరిపాలనలో పలు పథకాలను అమలు చేస్తుంటారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కాంపన్సేటరీ ఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (ఏపీసీఏఎంపీఏ) పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తారు. అటవీ భూమి, పర్యావరణ వ్యవస్థ సేవలు నష్టపోయినట్లయితే పరిహారం ద్వారా అటవీకరణను పెంచడం, సహజ పునరుత్పత్తి సహాయంతో అడవుల నాణ్యతను మెరుగుపర్చడం, జీవ వైవిధ్యాన్ని సుసంపన్నం చేయడం, వన్యప్రాణుల అవాసాలను మెరుగుపర్చడం, అటవీ అగ్ని నియంత్రణ, అటవీ రక్షణ, నేల, నీటి సంరక్షణ కోసం ప్రతిఏటా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేస్తారు. ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే 48 వీఎసఎస్ కమిటీలను ఏర్పాటు చేసి వీటి ద్వారానే అడవుల్లో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు, నీటికుంటలు, పూడిక తీత పనులు, మొక్కలు నాటడం, అడవుల్లో విత్తనాలు చల్లించడం తదితర పనులను చేపడతారు.

# ఉల్లి సాగు విస్తీర్ణం పెరిగినా.. దిగుబడులు తగ్గి రైతుల కష్టాలు

కర్నూలు,,(మనసులోమాట) సెప్టెంబర్25: కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు విస్తీర్ణం 45,278 హెక్టార్లు. ఈ ఏడాది ఈ-క్రాప్ రికార్డుల ప్రకారం 52,306 ఎకరాల (20,923 హెక్టార్లు)లో సాగు చేశారు. ఈ నెఖారుల వరకు ఈ-క్రాప్ నమోదుకు అవకాశం ఉండటంతో మరో 2-3 వేల ఎకరాలు పెరిగే అవకాశం ఉందని ఉద్యాన శాఖ అధికారుల అంచనా. పంట దిగుబడులు చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలకు ఉల్లి దిబ్బతిని దిగుబడి కూడా భారీగా తగ్గిపోయింది. చేతికొచ్చిన అరకొర పంట దిగుబడులు అమ్మడానికి కర్నూలు మార్కెట్‌కు వస్తే.. ధరలు పతనమై కష్టజీవులు కన్నీళ్లు పెట్టారు. క్వింటా కనిష్ఠంగా రూ.వంద కూడా పలకని పరిస్థితి.మట్టిలో పోసిన పెట్టుబడి, భార్యపిల్లలు పొలంలో చేసిన కష్టం దేవుడెరుగు.. పంట కోత, రవాణా ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో పలువురు రైతులు పొలంలోనే వదిలేశారు. ఉల్లి రైతుల కన్నీటి వ్యథలను ఆంధ్రజ్యోతి వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది. కూటమి ప్రభుత్వం స్పందించి ఉల్లి రైతులకు అండగా నిలబడింది. మద్దతు ధర క్వింటాకు రూ.1,200 ప్రకటించింది. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. పెట్టుబడిలో కొంతైనా చేతికొస్తుందని, చేసిన అప్పుకు వడ్డీలైనా చెల్లించవచ్చని ఉల్లి దిగుబడులు మార్కెట్‌కు తీసుకొచ్చారు. సాగు పెట్టుబడి కాదని పంట కోత, రవాణా కోసం ఎకరాకు రూ.35-40 వేల వరకు అప్పులు చేశారు.



**కొన్న ఉల్లికి డబ్బుల కోసం..**

కర్నూలు మార్కెట్ యార్డులో ఆగస్టు 31న మద్దతు ధర రూ.1,200 ప్రకారం ఏపీ మార్క్‌ఫెడ్ నేరుగా ఉల్లి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. అదే క్రమంలో మార్కెట్ యార్డు లైసెన్స్‌డ్ వ్యాపారులు పర్చేజ్ డిఫరెంట్ ప్రైజ్ స్కీం (పీడీపీఎస్) కింద కొనుగోలు చేసిన ఉల్లి ధరపై వ్యత్యాసం అమౌంట్ (ఉదా: వ్యాపారికి క్వింటా రూ.350కు కొనుగోలు చేస్తే మిలిగిన వ్యత్యాసం డబ్బులు రూ.950 ప్రభుత్వం ఇచ్చేలా) ప్రభుత్వం చెల్లిస్తుంది. ఏపీ మార్క్‌ఫెడ్ 69,390 క్వింటాళ్లు (6,939 మెట్రిక్ టన్నులు) కొనుగోలు చేసింది. రూ.8.12 కోట్లు, వ్యాపారులు పీడీపీఎస్ కింద 80,230 క్వింటాళ్లు (8,023 మెట్రిక్ టన్నులు) కొనుగోలు చేశారు.వ్యత్యాసం (డిఫరెంట్) అమౌంట్ రూ.7.06 కోట్లు కలిపి రూ.15.18 కోట్లు ఉల్లి రైతులకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం రూ.2 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారు. పంట అమ్ముకొని 15-20 రోజులు గడిచినా ఉల్లి డబ్బులు రాకపోవడంతో పంట కోత, రవాణా ఖర్చులకు చేసిన అప్పులు కూడా చెల్లించలేక కష్టజీవులు కన్నీరు పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉల్లి కొనుగోలు డబ్బులు చెల్లించడంతో పాటు ఇకపై కొనుగోలు చేసే ఉల్లికి అదే రోజు డబ్బులు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. ఉల్లి కొనుగోలు చేసిన డబ్బులే సకాలంలో ఇవ్వడం లేదు.. హెక్టారుకు రూ.50 వేలు సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ డబ్బులు ఎప్పుడిస్తారో..? అని ప్రశ్నిస్తున్నారు.

**క్వింటా ఉల్లికి రెండు వందలు ధరలేదు..**

'రెండెకరాల్లో ఉల్లి సాగు చేస్తే 250 బస్తాలు (125 క్వింటాళు ్ల) దిగుబడి వచ్చింది. క్వింటా రూ.రెండు, మూడు వందలు కూడా పలకకపోవడంతో చేనులోనే వదిలేద్దామనుకున్నా.. ప్రభుత్వమోళ్లే కింటాలు రూ.1,200లకు కొంటుదని చెప్పారు.. పెట్టుబడిలో కొంతైనా చేతికొస్తుందనే ఆశతో పంటకోత, రవాణా ఖర్చులకు మరో రూ.45 వేలు అప్పు చేసి కర్నూలు మార్కెట్‌కు తీసుకొచ్చాను. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారు. నాకు రూ.1.25 లక్షలు రావాల్సి ఉంది. 15 రోజులైనా సొమ్ము రాలేదు. అప్పులు ఇచ్చినవారు మా ఇంటి చుట్టూరా తిరుగుతున్నారు. ఉల్లి అమ్మిన దుడ్లు ఎప్పుడిస్తారో ఏమో..'

# ఏపీ అసెంబ్లీలో కొత్తభవనం ప్రారంభం






అమరావతి(మనసులోమాట)సెప్టెంబర్25: రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు తిరిగి ఊపందుకుంటున్నాయి. ఇందులో భాగంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రాంగణంలో రూ.3.55 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు పొంగూరు నారాయణ, పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా, రాష్ట్రానికి శాశ్వత, పూర్తిస్థాయి అసెంబ్లీ భవన నిర్మాణాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, "ఈ నూతన భవనాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మొదటి అంతస్తులో విప్‌లకు కేటాయించామన్నారు. త్వరలోనే ఇక్కడ మీడియా పాయింట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని అయ్యన్న పేర్కొన్నారు. ఈభవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావడానికి మంత్రి నారాయణ ఎంతో కృషి చేశారని స్పీకర్ తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ, ఈ భవనాన్ని మొదట రూ.5 కోట్ల అంచనాలతో ప్రారంభించినప్పటికీ, కేవలం రూ.3.50 కోట్లతోనే పూర్తి చేశామని వెల్లడించారు. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే నిర్మాణం ఆలస్యమైందని ఆయన తెలిపారు. "త్వరలో కొత్త అసెంబ్లీ ప్రధాన భవనం నిర్మాణం చేపడతాం. దానికి సంబంధించిన డిజైన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. త్వరలోనే వాటిని ప్రజల ముందు ఉంచుతాం" అని నారాయణ స్పష్టం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, శాసనసభ అవసరాలకు అనుగుణంగా చేపట్టే నిర్మాణాలకు నిధుల కొరత లేదని పేర్కొన్నారు.

## నేడు ధైర్యలక్ష్మిగా కనకమహాలక్ష్మి అమ్మవారు

**లడ్డూలతో ప్రత్యేక అలంకరణ**
**పోటెత్తిన భక్తులు..**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్25: నగరపరిధి బురుజుపేటలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరానవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగోరోజు అమ్మవారిని ప్రత్యేక లడ్డూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నాలుగవరోజు అమ్మవారు ధాన్యలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ధాన్యలక్ష్మి అమ్మవారి అలంకరణకు గాను నగర వాస్తవ్యులు ఎస్.రామరవీంద్ర రూ.75వేలు విరాళంగా సమర్పించారు. భక్తలుకు ఆలయ అర్చకులు సాంప్రదాయప్రకారం పూజలు నిర్వహించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహనాధికారి కె.శోభారాణి, సహాయకార్యనిర్వహనాధికారి ఆనంద్ కుమార్, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సి.హెచ్.వి.రమణ, సహాయ కార్యనిర్వహణాదికార్లు ఎన్. ఆనంద్, రాజేంద్ర కుమార్, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు. శుక్రవారం తులసీదళములతో "శ్రీ ధైర్యలక్ష్మీ" అలంకారములో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

**గతంలో స్కూల్ పిల్లలకు గంజాయి పంపిణీ చేసే దుస్థితి.**
**సీఎం కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.**
**ఈగల్ విభాగం ద్వారా గంజాయిని కట్టడి చేశాం.**
**రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు.**
**శాసనసభలో హెూం మంత్రి అనిత**



అమరావతి(మనసులోమాట),సెప్టెంబర్ 25 :- రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభలో గురువారం మాట్లాడిన ఆమె, వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు లేవని, మద్యం ధరల భయంతో యువత గంజాయి వైపు మొగ్గుచూపిన దుస్థితిని గుర్తుచేశారు. అప్పట్లో స్కూల్ పిల్లలకే గంజాయి పంపిణీ చేసే దుస్థితి ఉండేదని, సీఎం చంద్రబాబు నాయుడు కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది అని అన్నారు. గంజాయి మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' విభాగం ద్వారా 40 వేలకు పైగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. నేరాలపై శాతం తగ్గుదల: జాతీయ స్థాయిలో వచ్చిన నివేదికల ప్రకారం రాష్ట్రంలో నేరాలు 60 శాతం మేరకు తగ్గాయని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 'శక్తి' మొబైల్ యాప్‌ను తీసుకువచ్చాం. అలాగే న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయడం వల్ల కేసుల్లో నిందితులకు శిక్షలు పడుతున్నాయి అని చెప్పారు.ఫోరెన్సిక్ వ్యవస్థ పునరుద్ధరణ: వైసీపీ పాలనలో ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణాన్ని నిలిపివేశారు. మేము ప్రభుత్వంలోకి వచ్చేసరికి 25 వేల ఫోరెన్సిక్ నివేదికలు పెండింగ్‌లో ఉండగా, వాటిని 1600కు తగ్గించాం. ఇది మా కట్టుబాటును చూపిస్తుంది అని అనిత పేర్కొన్నారు. సోషల్ మీడియా ముప్పు పై ఆందోళన: రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హెూం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెూం మంత్రి స్పష్టం చేశారు.

## వైసీపీలో చేరిన టీడీపీ, బీజేపీ నేతలు



కర్నూల్ (మనసు లో మాట) సెప్టెంబర్25: కర్నూలు జిల్లాలో కూటమికి షాక్ తగిలింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ఎమ్మిగనూరుకు చెందిన బీజేపీ, టీడ పీ నేతలు మురహరిరెడ్డి, కిరణ్ కుమార్, మధుతో పాటు మల్లిఖార్జున్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరినీ జగన్మోహ్న్ రెడ్డి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆధ్వర్యంలో వారంతా వైసీపీలో చేరారు. గత ఐదేళ్లలో జగన్ చేసిన మంచి పనులు తమకు నచ్చాయని, ప్రస్తుత ప్రభుత్వం కార్యకర్తలను పట్టించుకోకపోవడమే కాకుండా ప్రజలకు తగ్గట్టు పనిచేయడంలేదని ఆరోపించారు. అందువల్లనే వైసీపీలో చేరుతున్నట్లు మురహరిరెడ్డి, కిరణ్ పేర్కొన్నారు

# రోడ్డుప్రమాదంలో తండ్రి, కూతరు మృతి

**ఆసుపత్రివద్ద కుటుంబసభ్యుల రోదన**
**మృతులు ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావుకు బందువులు**



చిలకలూరిపేట(మనసులోమాట)సెప్టెంబర్25: రోడ్డ ప్రమాదంలో వైద్యుడుతో సహా ఆయన కుమార్తె మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం తాతపూడి వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం తిరుపతికి చెందిన వైద్యుడు తంగేళ్ల వెంకట కిషోర్(42), ఆయన కుమార్తె అశ్వినందన(7) సహా ఏడుగురు కుటుంబసభ్యులు కారులో తిరుపతి నుంచి గుంటూరు వైపు బయలుదేరారు. ఈక్రమంలో తాతపూడి వంతెన వద్ద వీరి వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న తంగేళ్ల వెంకట కిషోర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన కుమార్తె అశ్వినందన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మిగిలిన వారికి స్వల్ప గాయాలు కాగా అయ్యాయి. వారికి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు బంధువులు కావడంతో ఆయన ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు. మృతుడు వెంకట కిషోర్ తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య సంధ్య యాదవ్ కూడా వైద్యురాలుగా పనిచేస్తున్నారు. భర్త, కూతురు చనిపోయారన్న వార్త తెలియడంతో సంధ్య బోరున విలపిస్తున్నారు.

# కేజీహెచ్‌లో సీబీఐ సోదాలు

**రీతూసాహూ కేసులో డాక్టర్లను ప్రశ్నించిన అధికారులు**
**మరణ ధ్రువీకరణపతరం జూనియర్ డాక్టర్ ఎలా ఇస్తారని ప్రశ్న**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్25: పశ్చిమ బెంగాల్ కుచెందిన రీతూ సాహూ అనుమానస్పద మృతి కేసులో సీబీఐ దూకుడు పెంచింది. విశాఖ ఫోర్త్ టౌన్లో నమోదైన కేసుగా అప్పట్లో సంచలనం రేపింది. తనకూతురిది అనుమానస్పద మృతికాదని హత్యేనని అప్పట్లో రీతూ తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఏపీ, వెస్ట్ బెంగాల్ సీఎంలకు లిఖితపూరిత ఫిర్యాదులిచ్చారు. తరువాత ఈకేసును సీబీఐకి అప్పగించారు. ఈక్రమంలో గురువారం సీబీఐ అధికారులు కేజీహెచ్ లో సోదాలు నిర్వహించారు. రీతూసాహూ మరణంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరుగురు వైద్యులు ఇచ్చిన తప్పుడు నివేదికపై మరణధ్రువీకరణ పత్రంపై ఎలాఇస్తారని ప్రశ్నించినట్టు తెలిసింది. డీసీఎస్, ఆర్ ఎంఓ ఇవ్వాల్సిన రిపోర్ట్ ను జూనియర్ డాక్టర్ ఎలా ఇస్తారని వైద్యులను అడిగారు. అప్పటి సూపరెంటెండెంట్ పేషీలో ఉన్న జూనియర్ డాక్టర్ మరణధ్రువీకరణ పత్రం పై ఎలా సంతకం చేస్తారంటూ ప్రశ్నించారు. అలాగే ప్రాధమికవైద్యం అందించిన ఆసుపత్రిని ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించారు. రీతూసాహూ పోస్ట్ మార్టం నివేదికను సీబీఐ అధికారులు పరిశీలించినట్టు తెలిసింది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## వాహన రంగానికి ఊతం

%కేంద్ర ప్రభుత్వం పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించడంతో ఆటోమొబైల్ రంగానికి ఊతమిచ్చినట్లయింది. ఒక్కో వస్తువుపై కనీసం ఐదు శాతం నుంచి గరిష్టంగా 15 శాతం వరకు జీఎస్టీ తగ్గించడంతో ముఖ్యంగా వాహనాల ధరలు పెద్దమొత్తంలో తగ్గనున్నాయి. దీంతో కొత్తగా ద్విచక్ర వాహనాలు, కార్లు కొనుగోలు చేద్దామ నుకుంటున్న వినియోగదారులకు ఇది ఊరటనిచ్చే అంశం. గతంలో ప్రతీ వాహనంపై రెండు శాతం ట్యాక్స్ పెంచుతున్నట్టు ఆగస్టు 13న రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించింది.దీంతో ఆ రోజు నుంచే కొనుగోళ్లపై ప్రభావం కనిపించిందని షోరూం నిర్వాహకులు అంటున్నారు. అయితే తాజాగా జీఎస్టీ స్లా బుల్లో జరిగిన మార్పులు ఈ నెల 22 నుంచి అమల్లోకి రావడంతో వివిధ రకాల వాహనాల ధరల్లో భారీ వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రతీ ద్విచక్ర వాహనంపై సగటున ఆరు వేల రూపాయలు మొదలుకొని గరిష్టంగా 20 వేల రూపాయల వరకు.. ఇక కార్లపైన 80 వేల నుంచి గరిష్టంగా రూ. 1.50లక్షల వరకు తగ్గనున్నాయి. వాహనాల ధరలు భారీ మొత్తంలో తగడంతో వినియోగదారులతో ఆటోమొబైల్ షోరూంలు కిటకిటలాడుతున్నా యి. ప్రస్తుతం దసరా, దీపావళి పర్వదినాలు ఉండడంతో కొనుగోళ్లు కూ డా భారీగా పెరిగే అవకాశముంది. ముఖ్యంగా పండుగ రోజుల్లో కొనుగోళ్లు గరిష్ట స్థాయికి చేరే అవకాశముంది.ధరలు ఎక్కువగా ఉన్నప్పుడే విరివిగా వాహనాలు కొనుగోలు చేసిన వినియోగదారులు తాజాగా జీఎస్టీ తగ్గింపుతో కొత్తగా కొనుగోలు చేసే వారి సంఖ్య రెట్టింపు కానుంది. ఈ సీజన్‌లో అన్ని షోరూంల్లోనూ నెలకు సగటున కనీసం ఇరవై కోట్ల రూపాయల వరకు బిజినెస్ ఉండే అవకాశముంది. మధ్యతరగతి ప్రజలు అధి కంగా వినియోగించే ద్విచక్రవాహనాలపై జీఎస్టీ 10 శాతం వరకు తగ్గనుండటంతో కొనుగోళ్లు ఊపందుకునే చాన్స్ ఉంది. అలాగే 10 లక్షల లోపూ విలువ కలిగిన కార్లపై కూడా రూ. లక్ష వరకు తగ్గే అవకాశం ఉండడంతో మధ్యతరగతి ప్రజలు కార్ల కొనుగోలుపై ఆసక్తి చూపే అవకాశం ఉందని ఆటోమొబైల్ రంగం వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ కొత్త శ్లాబులు అమలు వల్ల సెకండ్ హ్యాండ్ వెహికిల్ మార్కెట్‌పైనా తీవ్ర ప్రభావం పడనుంది. ద్విచక్రవాహనాల ధరలు కనీసం 10,000 రూపాయల వరకు తగ్గనుండటంతో పాత వాహనాలు కొనుగోలు చేయాలనే ఆలోచనతో ఉన్న వినియోగదారులు తమ నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది.రూ. లక్ష విలువ చేసే కొత్త బైకు.. సెకండ్ హ్యాండ్‌లో 70,000 రూపాయల వరకు అందుబాటులో ఉంటుంది. అలాగే కార్ల ధరల్లోనూ భారీగా తగ్గింపులు ఉండడంతో సెకండ్ హ్యాండ్ కార్ల అమ్మకాలు పూర్తిగా మందగించాయి. 10 లక్షల రూపాయల విలువ చేసే ప్రీ మియం వెరైటీ కారు ధరలో తగ్గించిన జీఎస్టీ స్లాబు ప్రకారం 10 శాతం కింద లక్ష రూపాయల వరకు ఆదా అవనుంది. ఈ లెక్కన చూసుకుంటే సెకండ్ హ్యాండ్‌లో ఆరు లక్షల రూపాయల నుంచి ఏడు లక్షల రూపాయల మధ్య లభించే కారు కన్నా.. కొత్త కారుపై లక్ష రూపాయలు వరకు తగ్గుముఖం పడుతుండటంతో మరో రెండు లక్షల రూపాయలు వెచ్చిస్తే కొత్త వాహనమే వస్తున్నందున ఆలోచనలు విరమించు కుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబుల్లో మార్పులు ప్రకటించినప్పటి నుంచే పాత వాహనాల కొనుగోళ్లు మందగించినట్లు సెకండ్ హ్యాండ్ వాహనాల విక్రేతలు వాపోతున్నారు.

**దసరా ప్రత్యేకం**

## నవరాత్రుల్లో ఐదవ రోజు

## మహాలక్ష్మీ అలంకారంలో జగన్మాత



విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతన్నాయి. అమ్మవారికి చేస్తున్న వేడుకలు ఆరో రోజుకు చేరాయి. శనివారం మహాలక్ష్మీ అలంకారంలో జగన్మాత భక్తులకు దర్శనమిస్తోంది. లోక స్థితికారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమష్టి రూపమైన అమృత స్వరూపిణిగా మహాలక్ష్మి దేవిగా భక్తులను అనుగ్రహిస్తోంది. మహాలక్ష్మీ అమ్మవారిని దర్శిస్తే ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తుందని భక్తుల నమ్మకం. తెల్లవారు జాము 4 గంటల నుంచే కొండకు చేరుకుంటున్న భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అమ్మవారి జయజయధ్వానాల మధ్య ఆలయ పరిసరాలు మారుమోగుతున్నాయి. కాగా.. ఐదో రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 వరకు ఆలయానికి భక్తులు పోటెత్తారు. దాదాపు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఇప్పటివరకూ మూడు లక్షల మందికి పైగా భక్తులు దేవీ ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. వివిధ సేవలు, టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలపై రూ.31.40 లక్షలు ఆదాయం వచ్చింది. మంగళప్రదమైన దేవత మహాలక్ష్మి. దుష్టరాక్షస సంహారాన్ని చేయడం ఒక అద్భుత ఘట్టం. మూడు శక్తుల్లో ఒకటైన మహాలక్ష్మి అమితమైన పరాక్రమాన్ని చూపించి హాలుడు అనే రాక్షసుడిని సంహరించింది. ఈ రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల భక్తులకు ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తాయని నమ్మకం.కాగా.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇబ్బందులు కలగకుండా అధికారులు, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు, ప్రజలు, విజయవాడ మీదుగా ప్రయాణించే వారికి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 25 నుంచి అక్టోబరు 5 వరకు వాహనాలు మళ్లిస్తున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ %-% విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలు ఇబ్రహీంపట్నం నుంచి జి.కొండూరు, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ మీదుగా మళ్లించారు. చెన్నై %-% హైదరాబాద్ రాకపోకలు సాగించే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్‌పల్లి మీదుగా దారి మళ్లించారు. ప్రజలు సహకరించాలని కోరారు.



## ఆస్టియోపోరోసిస్ పెద్ద సమస్యే!



ఆస్టియోపోరోసిస్.. చాపకింద నీరులా ఆరోగ్యాన్ని గుల్లచేస్తున్నది. మనదేశంలో ఆస్టియో పోరోసిస్ కేసులు అధికం. ఇక మహిళల్లో ఈ రుగ్మత ముప్పు మరింత ఎక్కువ. యాభై ఏళ్లు దాటాక మహిళల్లో దాదాపు 40 శాతం మంది ఆస్టియోపోరోసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆస్టియోపోరోసిస్ వచ్చిన మహిళల్లో మూడింట ఒక వంతు మందికి ఏదో ఒక దశలో తుంటి ఎముక ఫ్రాక్చర్ కేసులు తప్పక కనిపిస్తాయిఆస్టియోపోరోసిస్ అనేది సైలెంట్ కిల్లర్. ఇది ఎముకలను నెమ్మదిగా బలహీనపరుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 50 ఏళ్లు పైబడిన ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఈ వ్యాధి బారినపడుతున్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, హార్ట్ ఎటాక్, స్ట్రోక్‌ల కంటే ఎక్కువగా వేధిస్తున్నా సమస్య ఆస్టియోపోరోసిస్. అవగాహన లోపంతో ఈ వ్యాధితో బాధపడుతున్న మహిళలే అధికం. ఈ నేపథ్యంలో ఎముక ఆరోగ్యం కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?వ్యాధిని ఎలా గుర్తించాలి? వంటి అంశాలను తెలుసుకుందాం. ఆస్టియోపోరోసిస్ అనేది ఎముక సాంద్రత తగ్గి, క్రమంగా ఎముక క్షీణించడం వల్ల ఏర్పడే దీర్ఘకాలిక వ్యాధి. ఫలితంగా ఎముకలు బోలుబోలుగా, బలహీనంగా అవుతాయి. పెళుసు బారతాయి. ఫలితంగా విరిగే ముప్పు పెరుగుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం బీఎమ్‌డి 2.5 ఎస్‌డిలు తక్కువగా ఉన్నవారికి ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశం ఎక్కువని తేల్చింది.

### మహిళల్లో అధికం

ఆస్టియోపోరోసిస్ ఉందని తెలుసుకున్న 50 శాతం మందిలో.. మెనోపాజే అం దుకు ప్రధాన కారణమని తేలింది. రుతుక్రమం ఆగిపోయే దశ మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గుతున్నాయడానికి ఇదో సూచన. అండాశయాలు అనేవి రుతుక్రమాన్ని ప్రేరేపించే ఈస్ట్రోజెన్‌ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల ఇలా జరుగుతుంది.ఈస్ట్రోజెన్ హార్మోన్ ఎముకలు దృఢంగా ఉండటానికి సహకరిస్తుంది. ఎముకలు క్షయమయ్యే క్రమాన్ని నెమ్మదింపజేస్తుంది. ఇక ఈస్ట్రోజెన్ స్థాయులు దీర్ఘకాలంపాటు తక్కువగా ఉంటే.. ఆస్టియోపోరోసిస్ ముప్పు పెరుగుతున్నట్టు భావించాలి. మనదేశంలో మహిళలు పాలు, విటమిన్ డి ఉన్న పదార్థాలు తీసుకోవడం చాలా తక్కువ. అన్ని పోషకాలూ ఉన్న ఆహారాలు తీసుకోవడమూ వాళ్లలో తక్కువే. కాబట్టి మహిళల్లో ఈ రిస్క్ మరింత ఎక్కువ రుతుక్రమం ఆగిన మహిళల్లోనూ, గర్భసంచితో పాటు ఒకటి లేదా రెండు ఓవరీస్ తీయించుకున్న వాళ్లల్లో.. చాలాకాలం పాటు స్టెరాయిడ్స్ వాడేవారిలో వ్యాయామం చేయని వారిలో ఈ వ్యాధి త్వరగా సోకుతుంది.

### లక్షణాలు..

ఎముకలు దేహం లోపల ఉంటాయి కాబట్టి ఆస్టియోపోరోసిస్ వచ్చే సూచనలు ముందే కనిపించేందుకు అ వకాశం లేదు. ఇది చాపకింద నీరులా వచ్చే పరిణామం. ఎముకలు పలచబారడం దీర్ఘకాలం జరుగుతూ పోతే చిన్న గాయలకే ఎముకలు విరిగే ముప్పు పెరుగుతుంది. చిన్నపాటి ప్రమాదానికే ఎముక తేలిగ్గా విరిగిపోతుంటే దాన్ని ఆస్టియోపోరోసిస్‌గా గుర్తించవచ్చు. ఇక లక్షణాలు.ఒళ్లు నొప్పులు (జనరలైజ్‌డ్ బాడీ పెయిన్స్) ఎముకలు, కీళ్ల నొప్పులు (బోన్ అండ్ జాయింట్ పెయిన్స్).అలసట (ఫ్యాటిగ్‌నెస్) చిన్న ప్రమాదానికే ఎముక విరగడం విపరీతమైన వెన్ను నొప్పి, కాస్తంత వెన్ను ఒంగినట్లయి శరీరం ఎత్తు తగ్గడంఆస్టియోపోరోసిస్ ముదిరిపోయే వరకు వ్యాధి లక్షణాలు బయటపడవు. కానీ, వెన్ను, వీపు భా గంలో ఎముకల పెళు సుబారినట్లు అనిపించడం, మణికట్టు, తుంటిభాగాల్లో ఎము కల కూర్పులో మార్పులు, గూని.. లాంటివి ఆస్టియోపోరోసిస్‌కు హెచ్చరికలుగానే గుర్తించాలి. ఈ రుగ్మత ప్రభావాన్ని గుర్తించేందుకు సీటీ స్కాన్, మ్యాగ్నెటిక్ రిజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్‌ఐ) చేస్తారు.

### కారణాలు

వయసు పైబడటం ఎముకలు గుల్లబారటానికి అతి పెద్ద ముప్పు కారకం. ముప్పయి ఏళ్ల తర్వాత ఎము క సాంద్రత ఏటా ఒక శాతం చొప్పున తగ్గు తూ ఉంటుంది. దీంతో గుల్లబారే ముప్పూ పెరుగుతూ వస్తుంది. దాటాక ఇది మరింత తీవ్రమవుతుంది.మగవారి కన్నా ఆడవారికి ఎముకలు గుల్లబారే ముప్పు ఎక్కువ. దీనికి కారణం నెలసరి నిలిచిన తరవాత ఈస్ట్రోజెన్ హార్మోన్ గణనీయంగా తగ్గిపోవడం. ఈస్ట్రోజన్ ఎముక విచ్ఛిన్నం కాకుండా.. క్షీణించకుండా కాపాడుతుంది. నెలసరి నిలిచాక దీని రక్షణ కొరవడుతుంది. కండరాల మోతాదు తక్కువగా ఉండటం, బలహీనం గా, ఒక్కపలుచగా ఉండటమూ ఎముక క్షీణతకు దారితీస్తుంది. అందుకే లావుగా ఉండేవారితో పోలిస్తే సన్నగా ఉండేవారికి ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశం ఎక్కువ. ఎముక ఆరోగ్యానికఎముక నిర్మాణంలో క్యాల్షియం చాలా కీలకం. సాధారణ వ్యక్తులకు రోజుకు 600 మి.గ్రా క్యాల్షియం అవసరం. కౌమార పిల్లలకు, గర్భిణులకు, నెలసరి నిలిచినవారికి రోజుకు 1,200 మి.గ్రా కావాలి. కానీ మనదేశంలో సగటున 400 మి.గ్రా. మాత్రమే తీసుకుంటున్నారుదీనికి ప్రధాన కారణం పాలు, పెరుగు, మజ్జిగ, ఛీజ్ వంటివి తగినంత తీసుకోకపోవడం. మనం తినే ఆహారంలో వీటితోనే 70 శాతం క్యాల్షియం లభిస్తుంది. మిగతా పదార్థాల్లో కొద్దిగానే ఉంటుంది. మాత్రల కన్నా ఆహారం ద్వారా లభించే క్యాల్షియమే ఆరోగ్యానికి మంచిది. దీన్నే శరీరం బాగా గ్రహిస్తుంది.మహిళల్లో.ఆరోగ్య సమస్యలనగానే ఎంతసేపూ గుండెపోటు, క్యాన్సర్ వంటి తీవ్ర జబ్బులే గుర్తుకొస్తాయి. కానీ ఆస్టియోపోరోసిస్ తక్కువేమీ కాదు. మనదేశంలో ఆడవారిలో ప్రతి ఇద్దరిలో ఒకరు.. మగవారిలో ప్రతి ఐదుగురిలో ఒకరు దీంతో బాధపడుతున్నారుగుండెపోటుతో పోలిస్తే ఆస్టియోపోరోసిస్ ఫ్రాక్చర్లు రెండింతలు ఎక్కువ. రొమ్ముక్యాన్సర్ కన్నా ఇవి 2 రెట్లు ఎక్కువ. ఈ ఫ్రాక్చర్లు అప్పటికప్పుడు ప్రాణాల మీదికి తేకపోవచ్చు కానీ అసలే ప్రాణహాని ఉండదని అనుకోవడం పొరపాటు. తుంటి ఎముక విరిగినవారిలో 20శాతం ఏడాదిలోపే మరణిస్తుండటం విచారకరం.

## కరివేపాకు తినండి



కరివేపాకును నిత్యం పలురకాల వంటల్లో వేస్తుంటాం. వంటకాల్లో వచ్చే కరివేపాకులను దాదాపుగా చాలామంది పడేస్తుంటారు. కానీ ఆయుర్వేదం ప్రకారం చూస్తే కరివేపాకు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. కరివేపాకును తినడం వల్ల కలిగే లాభాలు ఏంటో చూద్దాం..కరివేపాకు వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిస్తే మాత్రం ఈ ఆకులను తినకుండా విడిచిపెట్టలేరు. కరివేపాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తినవచ్చు. లేదా కరివేపాకుల రసాన్ని రోజూ నీటిలో కలిపి తాగవచ్చు. ఉదయం పరిగడుపునే గుప్పెడు కరివేపాకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. ఇలా కరివేపాకులను ఏ రకంగా తీసుకున్నా కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

లాభాలు

కరివేపాకుల్లో ఆల్కలాయిడ్స్, మహానింబిన్, ముర్రాయనోల్, గ్లుకోసైడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు తదితర శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే విటమిన్లు ఎ, బి, సి, ఇ కూడా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకులను తినడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. కరివేపాకుతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం, వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది.కరివేపాకులలో యాంటీ హైపర్ గ్లసైమిక్ గుణాలు ఉంటాయి. అంటే ఇవి షుగర్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయన్నమాట. కరివేపాకులను తింటుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కరివేపాకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి.రోజూ కరివేపాకులను పరిగడుపునే తిం టుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. కరివేపాకుల్లో ఉండే ఫైటో స్టెరాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.

# నేడు, రేపు తెలంగాణలో భారీ వర్షాలు



హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్25: తెలంగాణ అంతటా గురువారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హైదరాబాద్ అంచనా వేసింది. ఊహించిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ఆ విభాగం ఆరెంజ్ హెచ్చరికను కూడా జారీ చేసింది. ఐఎండీ హైదరాబాద్ ప్రకారం, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో భారీ రుతుపవనాల వర్షాలు కాకుండా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ రెండు రోజుల పాటు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 1 వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇదిలావుండగా, వాతావరణ సూచనలతో ప్రఖ్యాతి గాంచిన వాతావరణ ఔత్సాహికుడు టి.బాలాజీ, 'ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాలు, భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, వరంగల్, సిరిసిల్ల, సిరిసిల్ల, కామారెడ్డి తదుపరి 3వ తేదీల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. హైదరాబాద్‌కు, 'కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు చినుకులు పడవచ్చు. మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి' అని ఆయన అంచనా వేశారు. గురువారం నగరంలో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. శుక్రవారం, శనివారం నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రెండు రోజుల పాటు నగరానికి ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. ఐఎండీ హైదరాబాద్ జారీ చేసిన రుతుపవన వర్షాల అంచనాను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ నివాసితులు తమ ప్రయాణాన్ని తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు తప్పని సరి జాగ్రత్తలు తీసుకోవానలి చూసించారు. దసరా నవరాత్రులు కొనసాగుతున్నందున మహిళలు బతుకమ్మ వేడుకలు చేసుకుంటున్నారు. వర్షాలు కురిసినప్పుడు మహిళలు జాగ్రత్తగా ఉండాలి బతుకమ్మలను చెరువుల్లో, కాలువల్లో కాకుండా ఇంట్లోనే నీటిలో వేయాలని సూచించారు.

## ఏసీబీ వలలో సైట్ ఇంజనీర్



హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్25: జనగామలోని తెలంగాణ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సైట్ ఇంజనీర్ సామల రమేష్ గురువారం అధికారిక సహాయం కోసం రూ.18,000 లంచం డిమాండ్ చేసినప్పుడు తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొడకండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (లో సైన్స్ ల్యాబ్ నిర్మాణం కోసం ' గ్రాంట్ పథకం" కింద ఫిర్యాదుదారుడు అమలు చేసిన పనుల తుది బిల్లును ప్రాసెస్ చేయడానికి, ఫార్వార్డ్ చేయడానికి అతను లంచం డిమాండ్ చేశాడు. రమేష్ ఫోన్ పే ద్వారా ప్రారంభ చెల్లింపుగా రూ.10,000 మొత్తాన్ని స్వీకరించాడు. గురువారం ఫిర్యాదుదారుడి నుండి మిగిలిన రూ.8,000 చెల్లింపును కూడా అంగీకరించాడు. రమేష్ వద్ద నుండి లంచంగా తీసుకున్న రూ.8,000 లంచాన్ని స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. అనవసర ప్రయోజనం పొందడానికి రమేష్ తన విధులను దుర్వినియోగం చేశాడని అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

## ములుగులో భారీ వర్షాలు




హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్25: తెలంగాణ అంతటా గురువారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హైదరాబాద్ అంచనా వేసింది. ఐఎండీ హైదరాబాద్ ప్రకారం, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో భారీ రుతుపవనాల వర్షాలు కాకుండా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అటు ములుగు జిల్లాలోని పలు మండలాల్లో గురువారం ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, ములుగు గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని సూచించారు.

# కొంపెల్లి వెంకట్ గౌడ్ మృతిపట్ల కేటీఆర్ సంతాపం



హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్25: ప్రముఖ రచయిత, తెలంగాణ వాది కొంపల్లి వెంకట్ గౌడ్ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ంతాపం తెలిపారు. ప్రముఖ రచయిత, తెలంగాణ మట్టిబిడ్డ కొంపెల్లి వెంకట్ గౌడ్ ఇక లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఆయన హఠాన్మరణం తెలంగాణ సాహిత్య రంగానికి, తెలంగాణ ప్రజలకు తీరని లోటు అన్నారు. వెంకట్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని, అనుభవాలను "వొడువని ముచ్చట"గా తెలంగాణ ప్రజలకు అందించిన వెంకట్ మరోవైపు ఆర్. విద్యాసాగర్ రావు ఆలోచనలను "నీళ్ల ముచ్చట"గా పుస్తక రూపంలోకి తీసుకొచ్చి ఇద్దరు మహానుభావుల ఆలోచనలను శాశ్వతంగా పదిల పరిచారని కొనియాడారు.వీరితో పాటు ప్రముఖ సాహితీవేత్త నోముల సత్యనారాయణ వంటి ప్రముఖుల జీవితాలను కూడా గ్రంథస్తం చేశారని చెప్పారు. తన జీవితకాలం ఆద్యంతం తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంపల్లి వెంకట్ గౌడ్ పోషించిన పాత్ర అద్వితీయమన్నారు. అంతే కాకుండా, తన రచనల ద్వారా బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అభ్యున్నతి కలగాలన్నఆలోచన విధానంతో తన సాహిత్య జీవితాన్ని సాగించారని వెల్లడించారు. గౌడన్నల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పి, సర్వాయి పాపన్న చరిత్రను అక్షరబద్ధం చేసి ఈ తరానికి అందించారని చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ తత్వం, ఉద్యమ స్ఫూర్తిని తన కలంలో నింపుకొని ఎన్నో రచనలు చేసిన ఆయన కృషి చిరస్మరణీయం అన్నారు. కొంపెల్లి వెంకట్ గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని కేటీఆర్ భగవంతుడిని ప్రార్థించారు.

# ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఏమైంది..?

**ధర పెరుగుతుంది కానీ ప్రభుత్వం కరుణించడం లేదు**

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపణి లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



కుమ్రం భీం : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలకు ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయినా లబ్ధిదారులకు బంగారం ఇవ్వడంలో విఫలమైందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి విమర్శించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 93 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపించేశారు. వీటితోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్దెనెక్కెందుకు మాత్రమే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుందని తెలిపారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ వారు గొప్పగా చెప్పుకున్న ఆరు గ్యారెంటీలు కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించాలి. పేద ప్రజలు లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం తమ ఆడబిడ్డ పెళ్ళికి వస్తుందని ఎంతో ఆశతో ఓట్లు వేస్తే ఇప్పుడు మాత్రం దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. బూటకపు మాటలతో నయ వంచన చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలి



%కుమ్రంభీం (మనసులోమాట)సెప్టెంబర్25: ఆసిఫాబాద్ మండలంలోని తుంపెల్లి పెద్దవాగు వద్ద హై లెవెల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తుంపెల్లి వాగు వద్ద ప్రస్తుతం ఉన్న వంతెన ఎత్తు తక్కువ ఉండడంతో వర్షాకాలంలో వాగు ఉప్పొంగినప్పుడు పూర్తిగా మునిగిపోతుందని, దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. ఆసిఫాబాద్ నుంచి తుంపెల్లి, మాలాన్‌గొంది, శేఖంగొండి గ్రామాలు, తిర్యాని మండలానికి వెళ్లే ప్రధాన రహదారి పై వంతెన లేకపోవడం వల్ల విద్యార్థులు, రైతులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎన్నో ఏళ్లుగా ప్రజల ఓట్లతో గెలుస్తున్న ప్రజాప్రతినిధులు కనీస వంతెన కూడా నిర్మించలేకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా వారు స్పందించి తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.ఆసిఫాబాద్ నుండి తుంపెల్లి, మాలాన్‌గొంది, శేఖంగొండి గ్రామాలకు వెళ్లే రహదారి ప్రస్తుతం గుంతలతో నిండిపోయిందని, ప్రయాణికులు రోజూ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారిని తక్షణమే మరమ్మతు చేసి గుంతలు పూడ్చాలని ప్రభుత్వాన్ని కోరారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను చేర్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం



బెజ్జూర్,(మనసులోమాట)సెప్టెంబర్25: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బెజ్జూర్ మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు రైతుల కోసం అందాల్సిన యూరియాను బ్లాక్లో అమ్ముకుని లాభాలు పొందుతున్నా రని ఆరోపించారురూ.275 కు లభించే యూరియాను రూ.1000 కి విక్రయి స్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన లో ఎమ్మెల్యేల గన్మెన్లు తుపాకులు చూపిం చి లారీల కొద్ది యూరియా కనిపించకుండా చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ ఎదుర్కోలేదని గుర్తుచే శారు. సిర్పూర్ నియోజకవర్గంలోని దిందా, చిత్తం వంటి గ్రామాల్లో రైతులు పంటలు వేసుకోలేకపోయారని, కష్టాల్లో ఉన్న పోడు రైతులు మహారాష్ట్రకు వెళ్ళి కూలిపనులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారుహరీశ్‌బాబు అటవీ అధికారు లను టార్గెట్ చేయడం వల్లే వారు పోడు రైతులను వ్యవసాయం చేయనీయడం లేద ని ఆరోపించారు. ఎన్నికల కోసం ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపేం దుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్షద్ హుస్సే న్, మండల కన్వీనర్ సారయ్య, ఖాజా, తిరుపతి, బాబు రావు, మోహన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




రేగొండ/భూపాలపల్లి (మనసులోమాట)సెప్టెంబర్25: రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడబోదని జర్నలిస్టుల ఇండ్ల ,హెల్త్ కార్డుల సమస్యలపై నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం భూపాలపల్లి ఇల్లందు క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) 3 వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజం సమాజంలో గౌరవప్రదమైన వృత్తి అని, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా జర్నలిజం పిలువ పడుతుందన్నారు.జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే ఒక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మెడికల్ హెల్త్ పాలసీ తో మెరుగైన వైద్య సేవలు అందేవని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెల్త్ కార్డుల వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఉద్యోగుల మాదిరిగా కొత్త హెల్త్ స్కీమును జర్నలిస్టులకు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, తెలంగాణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, తాటికొండ కృష్ణ ,రాష్ట్ర కార్య దర్శిలు చంద్రశేఖర్, రఘు ,బిక్షపతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారునూతన కమిటీ ఎన్నిక..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్లుజెఎఫ్)నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రం సతీష్ కుమార్,కార్యదర్శిగా గుజ్జ సారేశ్వర్, కోశాధికారిగా మండల రాంబాబు పాటు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలుగా టి. దుర్గయ్య, సామల ధనుంజయ,సుంకరి శ్రీధర్ పటేల్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా చింతల కుమార్ యాదవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కొలుగూరి సంజీవరావు, లతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి రహీం,నామాల రమేష్, కాత్రేవుల లచ్చయ్య,అంగడి గణపతి తదితరులు ఎన్నికయ్యారు.తెలంగాణ బ్రాడ్ క్యాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్(టీబిజెఎ) జిల్లా అధ్యక్షులుగా ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా బండి కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బొంగోని తిరుపతి, కోశాధికారిగా ఏనుగుల భాస్కర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా రొంటాల శంకర్, లతో పాటు జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పార్కింగ్ ప్రాంతంలో
# ఎలుగుబంటి దాడి..



మాస్కో,(మనసులోమాట)సెప్టెంబర్25: కార్లు నిలిపిన పార్కింగ్ ప్రాంతం వద్దకు పెద్ద ఎలుగుబంటి వచ్చింది. అక్కడున్న జనంపై అది దాడి చేసింది. ( గాయపడిన ఒక వృద్ధురాలు మరణించింది. ఈ నేపథ్యంలో ఆ ఎలుగుబంటిని కాల్చి చంపారు. రష్యాలోని పెట్రోపావ్లోవ్స్కీ-కామ్చాటీస్కీలో ఈ సంఘటన జరిగింది. వరుసగా కార్లు పార్క్ చేసిన ప్రాంతంలో అకస్మాత్తుగా పెద్ద ఎలుగుబంటి కనిపించింది. అక్కడున్న వ్యక్తులపై అది దాడి చేసిందికాగా, ఎలుగుబంటి దాడి నుంచి 12 ఏళ్ల బాలుడు తృటిలో తప్పించుకున్నాడు. వెంటనే కారులోకి ఎక్కి డోర్ మూసేశాడు. మరో వ్యక్తి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే ఎలుగుబంటి దాడిలో గాయపడిన 84 ఏళ్ల వృద్ధురాలు మరణించిందిమరోవైపు పోలీసులు, అధికారులు అలెర్ట్ అయ్యారు. ఒక స్కూల్ వద్ద ఆ ఎలుగుబంటిని కాల్చి చంపారు. అయితే ఆ ఎలుగుబంటి సృష్టించిన భయాందోళన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రానున్న 25 ఏళ్లలో.. 75 శాతం
# పెరగనున్న క్యాన్సర్ మరణాలు




న్యూఢిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: రాబోయే 25 ఏళ్లలో క్యాన్సర్ మరణాలు 75 శాతం పెరగనున్నట్లు ద లాన్సెట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఆ మరణాల సంఖ్య 18.6 మిలియన్లుగా ఉండనున్నది. వయసు మీదపడిన జనాభా పెరగడం కూడా ఓ కారణంగా భావిస్తూ రిపోర్టు ఇచ్చారు. కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 61 శాతానికి పెరగనున్నది. 2050 నాటికి కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 30.5 మిలియన్లుగా ఉండనున్నది. 1990 నుంచి క్యాన్సర్ మృతుల సంఖ్య 74 శాతానికి పెరిగినట్లు పరిశోధకులు అంచనా వేశారు.దిగువ, మధ్య తరగతి దేశాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. 1990 నుంచి 2023 మధ్య ఇండియాలో క్యాన్సర్ రోగుల సంఖ్య 26.4 శాతం పెరిగినట్లు రిపోర్టు తేల్చింది. ప్రపంచంలోనే ఇది అత్యధిక సంఖ్యగా భావిస్తున్నారు. చైనాలో క్యాన్సర్ కేసుల సంఖ్య 18.5 శాతం పడిపోతున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం క్యాన్సర్ మరణాలకు 44 రిస్క్ ఫ్యాక్టర్లు కారణమని పరిశోధకులు భావిస్తున్నారుపోగాకు, అనారోగ్యకరమైన ఆహారం, అధిక బ్లడ్ షుగర్ లాంటివి కొన్ని కారణాలని, వీటిని అదుపు చేసుకోవచ్చు అని నివేదికలో తెలిపారు.

# భర్తను కొట్టి చెవి కొరికిన భార్య..
## పోలీసులకు ఫిర్యాదు

లక్నో,(మనసులోమాట)సెప్టెంబర్25: ఇంట్లో గొడవ నేపథ్యంలో భర్తను భార్య కొట్టింది. అంతేగాక అతడి చెవి కొరికింది. దీంతో గాయం కావడంతో చెవికి కట్టుకట్టించుకున్నాడు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. భార్య తన చెవి కొరికిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లోఎనిమిదేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. అయితే ప్రస్తుతం విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు.

# నిప్పులు కక్కిన రైలు.. నింగికెగసిన అగ్ని ప్రైమ్..

దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: భారత్ ఆయుధ శక్తి మరో కీలక ముందడుగు వేసింది. తొలిసారి రైలు పైనుంచి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించే సామర్థ్యాన్ని పరీక్షించింది. ఈవిషయాన్ని డీఆర్డీవో, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. అణుసామర్థ్యం ఉన్న అగ్ని ప్రైమ్ క్షిపణిని దీని) పైనుంచి ప్రయోగించినట్లు రాజ్‌నాథ్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఆయన రక్షణ పరిశోధనాభివద్ధి సంస్థ (డీఆర్‌డీవోను అభినందించారు. అతితక్కువ సమయంలో అవసరమైన చోటుకు తరలించి ప్రయోగించేలా రైలు ఆధారిత మొబైల్ లాంఛింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. "ప్రత్యేకంగా డిజైన్ చేసిన రైల్ బేస్డ్ మొబైల్ లాంఛర్ నుంచి తొలిసారి క్షిపణి ప్రయోగం చేపట్టాం. రైల్ నెట్‌వర్క్ సాయంతో ఎటువంటి ముందస్తు తక్కువ రియాక్షన్ టైమ్‌లో శత్రువు కంటపడకుండా ప్రయోగించవచ్చు" అని పేర్కొన్నారు.

**సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం పొడిగింపు**

ఇక అగ్నిప్రైమ్ మిసైల్ లో చాలా అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇది భారత రక్షణకు అదనపు బలాన్ని చేకూరుస్తుంది. దీనిలో రింగ్ లేజర్ గైరో ఆధారిత ఇనర్షల్ నేవిగేషన్, మైక్రో ఇనర్షల్ నేవిగేషన్ సిస్టమ్‌లను అమర్చారు. దీంతోపాటు జీపీఎస్,



నావిక్ శాటిలైట్ నేవిగేషన్లకు కూడా దీన్ని వాడుకొనే ఆప్షన్ ఉంది. ఇక ఈ మిసైల్‌కు ఉన్న కెనిస్టర్ డిజైన్ కారణంగా తేలిగ్గా ఎక్కడికైనా రవాణా చేసి భద్రపర్చవచ్చు.

ఇది లాంఛింగ్‌కు అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఇప్పటికే అగ్ని-పి క్షిపణి పలు టెస్టుల్లో సామర్థ్యాన్ని నిరూపించుకొంది.

# రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లుతో రక్షణశాఖ ఒప్పందం

దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: వాయుసేనలో కీలక సేవలందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలకనున్న రక్షణ శాఖ.. వీటి స్థానంలో తేజస్ జెట్లను ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రూ.62,370 కోట్లతో 97 తేజస్ యుద్ధ విమానాల వీ౧1 కొనుగోలుకు సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో రక్షణశాఖ ఒప్పందం చేసుకొంది. ఇందుకోసం ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నెలలోనే ఈ ఒప్పందం పూర్తయ్యింది.మిగ్-21 యుద్ధవిమానాల స్థానంలో ఈ సింగిల్ ఇంజిన్ ఎంకే-1ఏ తేజస్ జెట్‌లను ప్రవేశపెడుతున్నారు. తాజాగా సమీకరిస్తున్న 97 విమానాల్లో.. 68 యుద్ధవిమానాలు, 29 ట్విన్ సీటర్స్ ఉండనున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. ఈ అత్యాధునిక ఫైటర్ జెట్లలో ఉత్తమ్ రాడార్, స్వయం రక్షా కవచ్ వ్యవస్థలతోపాటు కంట్రోల్ యాక్యుయేటర్‌లు ఉంటాయి. వీటిలో 64శాతానికి పైగా దేశీయ కంటెంట్, 67 దేశీయ ఉత్పత్తులు ఉండనున్నాయని రక్షణశాఖ పేర్కొంది.2027-28 నుంచి వీటి సేకరణ ప్రారంభమవుతుందని, తద్వారా వాయుసేన సామర్థ్యాలు పెరగడంతోపాటు ఆత్మనిర్భర భారత్,



భారత రక్షణ సంసిద్ధతలను మరింత పెంపొందిస్తుందని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టు వచ్చే ఆరేళ్లలో ఏడాదికి 11,750 ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపాయి. అయితే, హెచ్ఏఎల్‌తో ఇది రెండో ఒప్పందం కాగా.. రూ.48వేల కోట్లతో 83 తేజస్ యుద్ధవిమానాల సమీకరణకు రక్షణ శాఖ 2021 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

# సీబీఎస్ఈ 'సింగిల్ గర్ల్ చైల్డ్' మెరిట్ స్కాలర్‌షిప్.. దరఖాస్తులు షురూ




దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: మీరు పదో తరగతి పూర్తి చేసిన బాలికలా? తల్లిదండ్రులకు మీరొక్కరే సంతానమా? అయితే, సీబీఎస్ఈ ప్రకటించిన ఈ మెరిట్ స్కాలర్‌షిప్(మీ కోసమే. తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉండి ప్రతిభావంతులైన ఆడపిల్లల్ని చదువుల్లో ప్రోత్సహించేందుకు సీబీఎస్ఈ ఈ ప్రత్యేక స్కాలర్‌షిప్‌ని అందిస్తోంది. ఇందులో భాగంగా 2025 సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతి పాసై ప్రస్తుతం సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలల్లో 11వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్ కోసం అక్టోబర్ 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే, గతేడాది ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులు రెన్యువల్ చేసుకోవచ్చు. కొత్తగా దరఖాస్తులు, రెన్యువల్ కోసం సీబీఎస్ఈ అధికారిక వెబ్‌సైట్ ముఖ్యాంశాలివే.. పదో తరగతి పరీక్షల్లో కనీసం 70శాతం, ఆపైన మార్కులు సాధించిన వారే ఈ స్కాలర్‌షిప్ అవార్డుకు అర్హులు దరఖాస్తు చేసుకొనే విద్యార్థినులు సీబీఎస్ ఈలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే, ప్రస్తుతం సీబీఎస్ఈ అనుబంధ పాఠశాల్లో 11, 12వ తరగతులు అభ్యసిస్తుండా ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులకు ప్రతి నెలా ?1000 చొప్పున రెండేళ్ల పాటు అందజేస్తారు. విద్యార్థినికి చెందిన ఖాతాలోనే ఈ మొత్తాన్ని జమ చేస్తారు. విద్యార్థిని ట్యూషన్ ఫీజు పదో తరగతిలో నెలకు రూ.2500బీ సీబీఎస్ఈ 11, 12 తరగతులకు రూ.3వేలు మించరాదు సీబీఎస్ఈ బోర్డులో విద్యనభ్యసిస్తున్న ఎన్నారై విద్యార్థినులూ ఈ అవార్డుకు అర్హులే. వీరి ట్యూషన్ ఫీజు నెలకు రూ.6వేలు మించకూడదు ఈ స్కాలర్‌షిప్‌నకు ఇప్పటికే ఎంపికైన విద్యార్థినులు 11వ తరగతి తర్వాత మళ్లీ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది 11వ తరగతి నుంచి 12వ తరగతికి రెన్యువల్ చేయించుకోవాలంటే సదరు విద్యార్థినులు కనీసం 70శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించాల్సి ఉంటుం తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.8లక్షల కన్నా తక్కువ ఉండాలి.ఈ దరఖాస్తుల్ని సంబంధిత పాఠశాలలు అక్టోబర్ 30 నాటికి వెరిఫికేషన్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది.

## ప్రభుత్వ వైద్య
# కళాశాలల్లో 10 వేల సీట్ల పెంపు



దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్25: దేశంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 10 వేల సీట్లు పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనివల్ల వైద్యవిద్య సామర్థ్యం పెరిగి ఎక్కువ మంది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వస్తారని, అన్ని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఆ మేరకు కొత్త విభాగాలు ప్రవేశపెట్టడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తదనుగుణమైన మౌలిక వసతుల కల్పనకు రూ.15,034 కోట్లు ఖర్చు చేయనుంది. దేశీయంగా నౌకా నిర్మాణంలో ఊపు తెచ్చేందుకు రూ.69,725 కోట్ల భారీ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమావేశమైంది. రూ.94,916 కోట్ల విలువైన అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళి పండగల సందర్భంగా రైల్వే ఉద్యోగులకు ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ (పీఎల్‌బీ) కింద 78 రోజుల వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. దేశంలోని అన్ని జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ)ని ప్రోత్సహించడానికి రూ.2,277 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో రూ.2,192 కోట్లతో రైల్వే జంటమార్గాలు, రూ.3,822 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మించాలని నిర్ణయించింది.

### ఒక్కో వైద్య విద్య సీటుకు రూ.1.50 కోట్ల ఖర్చు

వైద్యసేవల విస్తరణలో భాగంగా 2028-29 నాటికి దేశంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 5వేల పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచుతారు. ఒక్కో సీటు మౌలిక వసతుల కల్పనకు ఇదివరకు రూ.1.20 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి దాన్ని రూ.1.50 కోట్లకు పెంచుతున్నారు.

### నౌకా నిర్మాణ రంగానికి భారీ ప్రోత్సాహకం

దేశంలో నౌకానిర్మాణం, నౌకాయాన రంగాలను ప్రోత్సహించడానికి ప్రకటించిన ప్యాకేజీని నాలుగు భాగాలుగా విభజించి ప్రోత్సాహకాలు అందిస్తారు. తొలి భాగమైన 'నౌకా నిర్మాణ ఆర్థిక సహాయ పథకం' కోసం రూ.24,736 కోట్లు కేటాయించారు. ఇది 2036 మార్చి 31వరకు అమల్లో ఉంటుంది. దేశంలో తయారయ్యే రూ.100 కోట్ల లోపు విలువైన నౌకలకు 15%, అంతకు మించిన నౌకలకు 20%, గ్రీన్/హైబ్రిడ్ నౌకలకు 25% ఆర్థిక ప్రోత్సాహకం దీనికింద అందిస్తారు. వీటికి ఉపయోగించే పరికరాల్లో కనీసం 30 శాతాన్ని దేశీయంగానే సమీకరించాలన్న షరతు విధించారు. నౌకాయాన అభివృద్ధి నిధికి రూ.25వేల కోట్లు కేటాయించారు. దీనిద్వారా దీర్ఘకాల రుణాలు అందిస్తారు. దేశీయంగా ఏటా 45 లక్షల టన్నుల మేర నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని విస్తరించేందుకు రూ.19,989 కోట్లతో ఒక పథకం అమలుచేయనున్నారు. దీనివల్ల ఏటా 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని, నౌకాయాన రంగంలోకి రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

### 10.91 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు లబ్ధి

2024-25లో రికార్డుస్థాయి సరకు రవాణా చేసినందుకు 10,91,146 మంది రైల్వే ఉద్యోగులకు కలిపి రూ.1,865.68 కోట్లు బోనస్‌గా అందిస్తారు. పీఎల్‌బీ నెలవారీ లెక్కపై పరిమితి కారణంగా గరిష్ఠంగా ఒక్కొక్కరికి రూ.17,951 లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ డీ సంస్థలు, జాతీయ ప్రయోగశాలలు, జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, ఉత్కృష్ట సంస్థలు (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్), యూనివర్సిటీల్లో సామర్థ్యాల పెంపు, మానవ వనరుల అభివృద్ధి కోసం 'శాస్త్రీయ, పారిశ్రామిక ఖర్చు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనివల్ల యువత విస్తృతంగా పరిశోధనలు కొనసాగించడానికి వీలవుతుంది.

# ఆ బ్యాంకు ఖాతాలో డబ్బే లేదు
## కోర్టులో నటి కరిష్మా కపూర్ పిల్లలు వెల్లడి

(మనసులోమాట)సెప్టెంబర్25: : పోలో ఆడుతూ జూన్ నెలలో సోనా కామ్‌స్టార్ ఛైర్మన్ సంజయ్ కపూర్ గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సంజయ్ కుటుంబంలో ఆస్తి వివాదం నడుస్తోంది. ఈక్రమంలో ఆయన భార్య ప్రియా సచ్‌దేవ్ చేసిన అభ్యర్థనపై దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.సంజయ్‌కు చెందిన రూ.30 వేల కోట్ల విలువైన సంపదలో వాటా కోసం మాజీ భార్య, బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ ఇద్దరు పిల్లలు కోర్టుకెక్కిన సంగతి తెలిసిందే. తమ సవతి తల్లి ప్రియా సచ్‌దేవ్ ఫోర్జరీ చేసి నకిలీ వీలునామాను సృష్టించారని పిల్లలు తమ అభ్యర్థనలో పేర్కొన్నారు. తమ తండ్రి మరణించేనాటికి ఆయన వ్యక్తిగత ఆస్తుల గురించిన వివరాలు తమకు తెలియవని వెల్లడించారు. దాంతో సంజయ్‌కు చెందిన స్థిర, చరాస్తుల వివరాలను సమర్పించాలని ఆయన భార్య ప్రియా



సచ్‌దేవ్ ను న్యాయస్థానం ఇప్పటికే ఆదేశించింది. తాజాగా ఈ కేసు విచారణ జరిగిందితన భర్త ఆస్తులను వెల్లడించేందుకు నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్ కుదుర్చుకునేలా అనుమతి ఇవ్వాలంటూ ఆమె కోర్టును కోరారు. సైబర్ సెక్యూరిటీ వంటి సమస్యలు ఎదురుకాకుండా కరిష్మా పిల్లలు, సంజయ్ తల్లి రాణీకపూర్ వాటిపై సంతకాలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ ఆస్తుల విషయంలో బయటకు వెల్లడి కాని ఆర్థిక వివరాలు ఉన్నాయని, అవి బయటకువస్తే కోలుకోలేని హాని జరుగుతుందని ఆమె వెల్లడించారు. అయితే ఆ డిమాండ్‌ను కరిష్మా పిల్లలు వ్యతిరేకించారు.దానివల్ల వీలునామాకు చెందిన ప్రశ్నలు లేవనెత్తడం వీలుకాదని కరిష్మా తరఫు లాయర్ న్యాయస్థానానికి వెల్లడించారు. సంజయ్ రాసినట్లుగా పేర్కొన్న వీలునామాలో ప్రస్తావించిన బ్యాంక్ ఖాతాలో అసలు డబ్బే లేదని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న దిల్లీ హైకోర్టు . "అంతా సీల్డ్‌కవర్‌లో ఇస్తే.. అవతలి పక్షం సమాధానాలు ఎలా ఫైల్ చేయగలుగుతుంది. ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం వీలుకాదు" అని ప్రియా సచ్‌దేవ్ అభ్యర్థనను తోసిపుచ్చింది. దీనిపై తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. కాగా.. కరిష్మా, సంజయ్‌కపూర్‌లు 2003లో వివాహం చేసుకొని 2016లో విడాకులు పొందారు. వారికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి.

# ఐరాసలో నాకు అవమానం దర్యాప్తు చేయాలని సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం

ఐరాస (మనసులోమాట)సెప్టెంబర్25:జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాల )పై ట్రంప్ సీరియస్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈవిషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి" అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవా చేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈ లోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి



చేయాలన్నారు.అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ వీడియో గ్రాఫర్ ట్రంప్–మెలానియాను ఎదుటి నుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. రష్యా 'పేపర్ టైగర్' కాదు.. 'బేర్' – ట్రంం

"నకు క్రెమ్లిన్ కౌంటర్భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను సమావేశంలో ఆయన ప్రస్తావించారు. "..ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్" అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు. "టెలిప్రాంప్టర్ లేకుండా ప్రసంగించడానికి నాకేమీ ఇబ్బందిలేదు. ఎందుకంటే దీనివల్ల హృదయం లోతుల నుంచి మాట్లాడవచ్చు. ఈ ప్రాంప్టర్‌ని ఆపరేట్ చేస్తున్నవారు పెద్ద సమస్యలో పడ్డారని మాత్రం చెప్పగలను. ఇక ఎస్కలేటర్ మొరాయించింది. నా భార్య మెలానియా లావుగా ఉన్నట్లయితే పడిపోయేదే. ఆమె, నేను చక్కని సౌష్టవంతో ఉన్నాం కాబట్టి నిలబడ్డాం" అని ఆయన చెప్పిన తీరుకు నవ్వులు విరబూశాయి.

## సందర్శకుల శునకాలపై సుంకం



నేషనల్ డెస్క్: పర్యాటకుల వెల్లువ నుంచి తమ ప్రాంతాల స్థానిక ప్రత్యేకతలను సంరక్షించుకోవడానికి ఇటీవల కొన్ని దేశాలు సందర్శకులపై పన్ను విధిస్తున్న విషయం తెలిసిందే. ఇదే కోవలో తమ నగరం పరిశుభ్రతను కాపాడుకోవడానికి సందర్శకుల వెంట వచ్చే శునకాలపైనా సుంకం విధించాలని ఉత్తర ఇటలీలోని ప్రముఖ పర్యాటక నగరం బొల్జానో నిర్ణయించింది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఇది అమలుకానుంది. రోజుకు సుమారు రూ.156 (1.50 యూరో)లు శునక యజమానులు చెల్లించాల్సి ఉంటుంది. ప్రసిద్ధ డోలమైట్ పర్వతాలను సందర్శించాలనుకునే యాత్రికులకు ఈ ప్రాచీన నగరం ప్రవేశ ద్వారం కనుకే ఇక్కడ పర్యాటకుల రద్దీ అధికం. పర్యాటకులే కాదు స్థానిక నగరవాసులు కూడా ఒక్కో శునకాన్ని పెంచుకుంటున్నందుకు గాను ఏడాదికి సుమారు రూ.10,400 (100యూరో)ల పన్ను చెల్లిస్తున్నారు. శునకాల మల,మూత్రాలను తొలగించి వీధులను, పార్కులను పరిశుభ్రంగా ఉంచడం కోసమే ఈ పన్ను విధిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ యంత్రాంగం చెబుతోంది. అలాగే కుక్కల డీఎన్ఏ నమోదు కోసం కూడా కొంత రుసుము విధిస్తున్నారు. పెంపుడు జంతువుల యజమానులు వీధుల్లో తమ శునకం మలాన్ని తొలగించకుండా వెళితే డీఎన్ఏ ద్వారా గుర్తించి వారికి రూ.62,500 (600యూరో)లు జరిమానా విధిస్తారట. ఇప్పటికే శునకం డీఎన్ఏ నమోదు చేసిన వారికి రెండేళ్ల పాటు పన్నులో రాయితీ ఉంటుందని కొత్త విధానానికి ఆద్యుడైన ప్రొవిన్షియల్ కౌన్సిలర్ లూయీ వాల్చర్ తెలిపారు. అయితే, పెంపుడు జంతువులను కూడా పన్నుల పరిధిలోకి తీసుకురావడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రాచీన నగర ప్రాముఖ్యతను కాపాడుకుంటూ పర్యాటకహితంగా కొనసాగించడానికి ఈపాటి జాగ్రత్తలు అవసరమేనని అధికారులు అంటున్నారు.

# భారత్‌కు నేను పెద్ద అభిమానిని.. కానీ: అమెరికా మంత్రి



న్యూయార్క్,(మనసులోమాట)సెప్టెంబర్25: తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమెరికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు"నేను భారత్ కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం.

అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది" అని క్రిస్ రైట్ అన్నారు."రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాల్సిన అవసరం భారత్‌కు లేదు. కానీ, తక్కువ ధరకు లభించడం వల్ల ఆ కొనుగోళ్లు కొనసాగిస్తోంది. కానీ, చమురు విక్రయాలతో వచ్చిన ఆదాయాన్ని రష్యా యుద్ధానికి వినియోగిస్తోంది. అందుకే, అలాంటి దేశంతో వాణిజ్యాన్ని భారత్ ముగించుకుంటే బాగుంటుంది. న్యూదిల్లీపై పెనాల్టీలువిధించాలని అమెరికా కోరుకోవడం లేదు. కేవలం యుద్ధాన్ని ముగించాలని మాత్రమే చూస్తున్నాం. భారత్ తమ ఇంధన దిగుమతుల గురించి ప్రత్యామ్యాయ మార్గాలను అన్వేషించుకుంటుందని ఆశిస్తున్నాం. న్యూదిల్లీతో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని అమెరికా మంత్రి వెల్లడించారు.

## గడాఫీ కేసు.. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు



ఫ్రాన్స్ (మనసులోమాట)సెప్టెంబర్25:మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అక్రమ నిధులకు సంబంధించిన కేసును విచారించిన పారిస్‌లోని న్యాయస్థానం ఆయన్ను దోషిగా తేల్చింది. 2007లో అధ్యక్ష ఎన్నికల సమయంలో గడాఫీనేతృత్వంలోని లిబియా ప్రభుత్వం నుంచి అక్రమంగా నిధులు తీసుకున్నారన్నది ఆరోపణ. అయితే, వీటిలో కొన్ని అభియోగాలు కొట్టివేయగా.. ఒకదాంట్లో మాత్రం దోషిగా నిర్ధరించిన న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. దీనిపై సర్కోజీ అప్పీలు చేసుకున్నా.. జైలుకు వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, జైలుకు వెళ్లే తేదీపై నిర్ణయాన్ని మాత్రం తర్వాత వెల్లడిస్తామని న్యాయస్థానం పేర్కొందిసర్కోజీ 2007 నుంచి 2012 వరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, 2007లో తన అధ్యక్ష ఎన్నికల ప్రచారానికి లిబియా నియంత గడాఫీ నుంచి భారీగా ఆర్థిక సాయం పొందారని ఆరోపణలు వచ్చాయి. దౌత్య సహాయం అందించేందుకు బదులుగా వీటిని స్వీకరించారనేది అభియోగాలు. అవినీతి, ప్రచారానికి అక్రమ నిధులు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు రుజువు కానప్పటికీ.. నేరపూరిత కుట్రలో మాత్రం సర్కోజీని న్యాయస్థానం దోషిగా నిర్ధరించి ఐదేళ్ల శిక్ష విధించింది. తీర్పు సమయంలో మాజీ అధ్యక్షుడు సహా ఆయన కుటుంబ సభ్యులు కోర్టు రూమ్‌లోనే ఉన్నారుసర్కోజీ ప్రభుత్వంలో పనిచేసిన ఇద్దరు మంత్రులను న్యాయస్థానం దోషులుగా తేల్చింది. ఎన్నికల ప్రచారానికి లిబియా నుంచి నిధులు సమకూర్చేందుకు వీరంతా కలిసి కుట్ర పన్నారని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో విచారణ జరగ్గా.. ఆయనపై వచ్చిన అభియోగాలను సర్కోజీ ఖండించారు. ఇదిలాఉంటే, అవినీతికి సంబంధించిన మరో కేసులో కూడా సర్కోజీకి గతంలో జైలు శిక్ష పడిన విషయం తెలిసిందే.

# సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి - జైశంకర్

(మనసులోమాట)సెప్టెంబర్25:ప్రపంచ దేశాలపై సుంకాలతో (అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు"పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు



సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారఈ స్థాయిలో ఆందోళనలు, ప్రమాదాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు బహుపాక్షికత వైపు చూడడం సహజమేనని అన్నారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా నిరాశాజనకంగా కనిపిస్తోందని, బహుపాక్షికత అనే భావనపై దాడులు, అంతర్జాతీయ సంస్థలు అసమర్థంగా మారడం లేదా వనరుల కొరతను ఎదుర్కోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయన్నారుసంస్కరణల ఆలస్యంతో మూల్యం చెల్లించడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వ్యవస్థలో తగిన ప్రాధాన్యం కోసం గ్లోబల్ సౌత్ దేశాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛాయుత ఆర్థిక పద్ధతులను అనుసరించడంతోపాటు దక్షిణాది వాణిజ్యాన్ని (%ూశీబ్ష్ట్ర-ూశీబ్ష్ట్ర "త్ష్మీఎవ%) పెంచుకోవడం, సాంకేతిక సహకారం అందించుకోవడం వంటివి ఎంతో ముఖ్యమని జైశంకర్ స్పష్టం చేశారు.

## ఎవరు బతకాలో ఆయుధాలే నిర్ణయిస్తున్నాయ్.. జెలెన్స్కీ



(మనసులోమాట)సెప్టెంబర్25: ఎవరు బతకాలో ఆయుధాలే నిర్ణయిస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీవ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో మానవ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన ఆయుధ పోటీ నెలకొందన్నారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో మాట్లాడిన ఆయన.. రష్యాకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారుఐరాస సహా ఇతర బలహీన అంతర్జాతీయ సంస్థలు ఉక్రెయిన్, గాజా, సుడాన్‌లో యుద్ధాలను నిలువరించలేకపోయాయని ఎండగట్టారు. "ఎవరు ప్రాణాలతో ఉండాలో ఆయుధాలే నిర్ణయిస్తున్నాయి. ఈ ప్రపంచంలో స్నేహితులు లేకపోతే ఆయుధాలు మాత్రమే ఉంటాయి. ఎలాంటి భద్రతా హామీలు ఉండవు. మాపై యుద్ధాన్ని రష్యా పొడిగిస్తూనే ఉంది. దానిని అంతర్జాతీయ సమాజం ఖండించాలి. పుతిన్‌ను ఇప్పుడు ఆపకపోతే.. ఈ యుద్ధం మరింత విస్తరిస్తుంది. రష్యా డ్రోన్లు యూరప్ అంతటా ఎగురుతున్నాయి" అని జెలెన్స్కీహెచ్చరించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించింది గత మూడేళ్లకు పైగా ఈ యుద్ధం కొనసాగుతూనే ఉంది. దానిని ఆపేందుకు జరుగుతోన్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ఏకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగినా కూడా యుద్ధాన్ని ఆపలేకపోతున్నారు. ఇదిలాఉంటే.. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఐరాస సభలో మాట్లాడారు. " పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు పలు సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోకముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## సొంతింటిపై పాక్ దృష్టి పెట్టాలి

జెనీవా,(మనసులోమాట)సెప్టెంబర్25: పాకిస్థాన్ సొంత పౌరుల మీద బాంబులు వేయడం, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడానికి బదులుగా తమ ఆర్థికవ్యవస్థను, మానవహక్కుల రికార్డులను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టాలని భారత్ హితవు పలికింది. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్సులో ఇటీవల జరిగిన పేలుడులో 24 మంది పాక్ పౌరులు, ఉగ్రవాదులు మృతిచెందిన విషయాన్ని పరోక్షంగా గుర్తు చేసింది. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మంగళవారం జరిగిన ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) 60వ సదస్సులో భారత దౌత్యవేత్త క్షితిజ్ త్యాగి ప్రసంగిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. అంతర్జాతీయ వేదికల నుంచి భారత్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం, భారత భూభాగం కోసం పాకులాడటం ఇకనైనా మానుకోవాలని పాక్‌కు సూచించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి ప్రస్తావిస్తూ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేయాలన్నారు.

**ఎర్డోగాన్ నోట మళ్లీ కశ్మీర్ మాట**

తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఐక్యరాజ్యసమితి వేదికపై మరోమారు కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. ఐరాస 80వ సర్వ ప్రతినిధి సభలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారత్, పాక్‌ల మధ్య సహకారం చాలా ముఖ్యమన్నారు. కశ్మీర్ సమస్యను ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా పరిష్కరించాలని, అక్కడి ప్రజలకు చర్చల ద్వారా మేలు జరగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వాలను కాపాడటం అత్యంత ముఖ్యమైన విషయంగా తాము పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ తమ అంతర్గత విషయమని భారత్ పదే పదే చెబుతున్నప్పటికీ.. ఎర్డోగాన్ గతంలోనూ ఈ అంశంపై మాట్లాడారు.

# సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

దిల్లీ / దుబాయ్,(మనసులోమాట)సెప్టెంబర్25: సౌదీ అరేబియా సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా దాదాపు రెండు దశాబ్దాలు పనిచేసిన గ్రాండ్ ముఫ్తీ షేక్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహమ్మద్ అల్‌షేక్ మృతిచెందారు. సౌదీ అరేబియా సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయన మన్ననలు పొందారు. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో ప్రముఖ పాత్ర పోషించారు. మత రాజ్యమైన సౌదీ అరేబియాలో మహిళల డ్రైవింగ్‌కు అనుమతి ఇవ్వడాన్ని, సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఇస్లామిక్ స్టేట్, అల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. "ఆయన మరణంతో ఇస్లామిక్ ప్రపంచం ఒక



గొప్ప జ్ఞానిని కోల్పోయింది" అని సౌదీ అరేబియా రాజాస్థానం ఒక ప్రకటనలో వెల్లడించింది. షేక్ అబ్దుల్ అజీజ్‌ను సౌదీ రాజు ఫహద్ 1999లో గ్రాండ్ ముఫ్తీగా నియమించారు.

**మోదీ సంతాపం**

సౌదీ అరేబియా గ్రాండ్ ముఫ్తీ షేక్ అబ్దుల్ అజీజ్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం సంతాపం వ్యక్తంచేశారు. "గ్రాండ్ ముఫ్తీ మరణంపై ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ బాధాకర ఘడియలో మన ఆలోచనలు, ప్రార్థనలు సౌదీ అరేబియా రాజ్యం, ప్రజల వెంట

# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

న్యూఢిల్లీ : అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.తప్పుగా విక్రయించడం.తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# కర్నూలు సహా దేశవ్యాప్తంగా 40వేల కోట్లతో రిలయన్స్ ఫుడ్ యూనిట్స్




దిల్లీ: పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఆహార పరిశ్రమ రంగంలో రూ.40 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కేంద్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 కార్యక్రమంలో ఈ ఒప్పందం కుదిరింది. ఇందులోభాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఓ పరిశ్రమను నెలకొల్పనుందిఇప్పటికే వివిధ వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్న రిలయన్స్ సంస్థ వేగంగా విస్తరిస్తున్న కన్జూమర్ ప్రొడక్ట్స్ రంగం పైనా దృష్టిపెట్టింది. ఇందులోభాగంగా ఇటీవల జరిగిన ఏజీఎంలో పెట్టుబడులకు సంబంధించిన ప్రణాళికను బయటపెట్టింది. ఆసియాలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులను నెలకొల్పనున్నట్లు అందులో తెలిపింది. ఈ ప్రణాళికలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో తాజాగా ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన కటోల్‌లో ఫుడ్, బేవరేజెస్ యూనిట్లను రూ.1500 కోట్లతో నెలకొల్పనుంది.కన్జూమర్ వ్యాపార విభాగంలో తనదైన ముద్ర వేసేందుకు రిలయన్స్ దూకుడుగా ముందుకెళ్తోంది. కాంపా, ఇండిపెండెన్స్ పేరుతో కార్బొనేటెడ్ సాఫ్ట్‌డ్రింక్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ను విక్రయిస్తోంది. ఇతర కన్జూమర్ ప్రొడక్టులను తీసుకొచ్చేందుకు ట్యాగ్జ్ ఫుడ్స్ వంటి బ్రాండ్‌లనూ కొనుగోలు చేసింది. రాబోయే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఇషా అంబానీ వెల్లడించారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్ఎంసీజీ కంపెనీగా అవతరించడంతో పాటు విదేశాలకూ విస్తరించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్స్‌తో పాటు ఇతర కన్జూమర్ కేటగిరీల్లో విస్తరణకు బ్లూప్రింట్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## మారుతీ సుజుకీ ఇన్‌విక్టోకు
# భారత్ ఎన్‌క్యాప్ 5 స్టార్ రేటింగ్



దిల్లీ: ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ ప్రీమియం స్ట్రాంగ్ హైబ్రిడ్ యుటిలిటీ కారు ఇన్‌విక్టో.. భారత్ ఎన్‌క్యాప్‌లో )లో 5 స్టార్ రేటింగ్ సాధించింది. ఈ మేరకు కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో డిజైర్, విక్టోరిస్ తర్వాత భారత్ ఎన్‌క్యాప్‌లో 5 స్టార్ రేటింగ్ సాధించిన మారుతీ సుజుకీ కార్లలో ఇన్‌విక్టో కూడా చేరిందిమారుతీ సుజుకీ తమ ఉత్పత్తుల్లో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని సంస్థ ఎండీ, సీఈవో హిసాషీ టకేయుచి తెలిపారు. భారత్ ఎన్‌క్యాప్ దేశీయంగా ప్రపంచస్థాయి టెస్టింగ్ ప్రొటోకాళ్లను తీసుకొచ్చిందన్నారు. దీంతో కస్టమర్లు మరింత అవగాహనతో వాహనాలను ఎంచుకునేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ 15 మోడళ్లలో 157 వేరియంట్లకు స్టాండర్డ్ ఫీచర్‌గా ఆరు ఎయిర్‌బ్యాగ్స్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే నెక్సా సేఫ్టీ షీల్డ్, అరెనా సేఫ్టీ షీల్డ్‌లు తమ వాహనాల్లో అధునాతన భద్రతా ఫీచర్లను అందిస్తున్నాయన్నారు.

# ఐదోరోజూ నష్టాల్లోనే సూచీలు.. 3 లక్షల కోట్లు ఆవిరి



ముంబయి: విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపుపై ఆందోళనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరిందిసెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.68గా ఉందిసెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌లలో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## నానో బనానా' క్రేజ్ మామూలుగా లేదు..
# నెలలో 500 కోట్ల ఏఐ ఫొటోలు




జీబ్లీ శైలి అనంతరం టెక్ ప్రియులు ఇప్పుడు నానో బనానా 3డీ బొమ్మలను సృష్టించుకోవటానికి తెగ ముచ్చట పడుతున్నారు ఈ కొత్త ఏఐ ఫీచర్ వారిని ఆకట్టుకుంటోంది. ఆ క్రేజ్ వల్లే ఒక్క నెలలో 500 కోట్ల ఇమేజ్‌లను సృష్టించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.జెమినీ 2.5 ఫ్లాష్ ఇమేజ్ టూల్ (దీన్నే ముద్దుగా నానో బనానా అని పిలుచుకుంటున్నారు))తో పలు మోడళ్ల ఇమేజ్‌లను సృష్టించుకునే సౌలభ్యాన్ని ఇటీవల గూగుల్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దానిని ఉపయోగించుకొని సెలబ్రిటీల నుంచి సాధరణ ప్రజల వరకు అందరూ రెట్రో ఇమేజ్, నవరాత్రి లుక్స్ వంటివాటిని క్రియేట్ చేసుకున్నారు. తాజాగా గూగుల్ ల్యాబ్స్ అండ్ గూగుల్ జెమినీ వైస్ ప్రెసిడెంట్ జోష్ వుడ్‌వార్డ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ..“జెమినీ యాప్ 500 కోట్ల మార్క్‌ను దాటింది. ఈ రైడ్ ఇంకా కొనసాగుతోంది” అని రాసుకొచ్చారు. దీనికి పిచాయ్ బదులిచ్చారు. 500 కోట్ల తరువాత చిత్రం నాదేనంటూ తన ఇమేజ్‌ను షేర్ చేశారునానో బనానా ఏఐ 3డీ మోడల్ అనేది నిజమైన బొమ్మ కాదు. ఇదో డిజిటల్ బొమ్మ. గూగుల్ ఇటీవల విడుదల చేసిన బనానా అనే ఏఐ టూల్ క్షణాల్లోనే దీన్ని సృష్టించి పెడుతుందినాణ్యమైన ఫొటో, జెమినీ ఏఐ ప్రాంప్ట్ ఉంటే చాలు. ఎవరైనా ఇట్టే తమ సొంత 3డీ డిజిటల్ బొమ్మను సిద్ధం చేసుకోవచ్చు. గూగుల్ ఏఐ స్టుడియో లోకి వెళ్లాలి. 'ట్రై నానో బనానా' ఫీచర్‌ను ఎంచుకోవాలి. ఫొటోను అప్‌లోడ్ చేసి, తగిన ప్రాంప్ట్ అందించాల్సి ఉంటుంది.

# 'రూపాయి'పై ఆర్‌బీఐ జోక్యం చేసుకోదా?



%అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ జీవనకాల కనిష్ఠాన్ని నమోదు చేస్తోంది. ప్రస్తుతం డాలర్ విలువ రూ.89కి సమీపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పట దాకా డాలరుతో పోలిస్తే మన రూపాయి విలువ 3.73% క్షీణించింది. రూపాయి మారకపు విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ఏం చర్యలు తీసుకుంటుందా అని పరిశ్రమ ఎదురు చూస్తోంది. తీవ్ర హెచ్చుతగ్గుల నివారణపైనే దృష్టి: రూపాయి విలువ విషయంలో ఈ ఏడాది మొదటి ఉంచీ ఆర్‌బీఐ తీవ్ర ఒత్తిడికి గురవుతోందని విశ్లేషకులు అంటున్నారు. అయితే స్పాట్ కరెన్సీ మార్కెట్‌లో దూకుడుగా జోక్యం చేసుకోకపోవచ్చనే అభిప్రాయంఎ డుతున్నారు. మారకపు విలువలో తీవ్ర హెచ్చుతగ్గులను అదుపులో ఉంచడానికి మాత్రమే ప్రయత్నిస్తోంది మినహా, 'రూపాయి విలువ ఇంత ఉండాలి' అనే దృక్పథంతో ఆర్‌బీఐ వ్యవహరించడం లేదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ ఒకరు పేర్కొన్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50% టారిఫ్ అమలు చేస్తున్న నేపథ్యంలో, రూపాయి విలువ తక్కువగా ఉంటే మన ఎగుమతులు భారీగా ఉన్నా.. స్పాట్ మార్కెట్‌లో జోక్యం విషయంలో ఆర్‌బీఐ అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నది విశ్లేషకుల మాట. టారిఫ్‌ల నుంచే: 2025-26లో ఇప్పటిదాకా రూపాయి విలువ 3.73% క్షీణించింది. క్రితం ఏడాది ఇదే సమయంతో పోల్చినా 3.56% తగ్గింది. రెండు ఆర్థిక సంవత్సరాల అనంతరం ఈ క్షీణత గరిష్ఠానికి చేరింది. అమెరికా టారిఫ్‌ల నేపథ్యంలోనే రూపాయి క్షీణత మొదలైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగడం, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలూ ఆజ్యం పోశాయి. విదేశీ మదుపర్లు దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విక్రయాలు చేపట్టడమూ, రూపాయి కుంగుదలకు కారణమవుతోంది.

## పీసీ మార్కెట్‌పై గూగుల్ గురి..
# మైక్రోసాఫ్ట్, యాపిల్‌తో పోటీకి మరోసారి రెడీ




మొబైల్ అనగానే అందరికీ గుర్తొచ్చేది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్. అంతగా ప్రజాదరణ పొందిన ఈ ఆపరేటింగ్ సిస్టమ్ కేవలం చిన్న డివైజులకే పరిమితం అయ్యింది. పర్సనల్ కంప్యూటర్ల విషయానికొచ్చేసరికి ఇప్పటికీ మైక్రోసాఫ్ట్ విండోస్, యాపిల్ మ్యాక్‌ఓఎస్‌దే హవా. వాటికి పోటీగా గూగుల్ సంస్థ క్రోమ్ ఓఎస్ తీసుకొచ్చి ఓ ప్రయత్నం చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు పీసీ మార్కెట్‌పై గూగుల్ మరోసారి దృష్టి సారించింది. పీసీల కోసం ఆండ్రాయిడ్ ఓఎస్‌ను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఆండ్రాయిడ్, క్రోమ్‌ఓఎస్‌ను విలీనం చేయనుంది. హవాయిలో జరిగిన స్నాప్‌డ్రాగన్ సమ్మిట్‌లో గూగుల్ ప్రతినిధి ఈ విషయాన్ని ధ్రువీకరించారుఆండ్రాయిడ్, క్రోమ్‌ఓఎస్‌ను మెర్జ్ చేస్తారంటూ ఎప్పటి నుంచో రూమర్స్ వినిపిస్తున్నాయి. స్నాప్‌డ్రాగన్ ఈవెంట్‌కు హాజరైన గూగుల్ ప్రతినిధి రిక్ ఓస్టెర్లో దీన్ని ధ్రువీకరించారు. పీసీల కోసం స్మార్ట్‌ఫోన్‌ల కోసం రెండు వేర్వేరు ఆపరేటింగ్ సిస్టమ్‌లను ప్రస్తుతం . పీసీలకూ జెమినీ, ఆండ్రాయడ్ ఏఐ ఫీచర్లను జోడించబోతున్నట్లు తెలిపారు. కంప్యూటింగ్ కేటగిరీలో ప్రతి ఒక్కరికీ ఆండ్రాయిడ్ సేవలందించేందుకు ఇదో మార్గంగా పేర్కొన్నారు.

# ఐఫోన్ తయారీ పరికరాలూ ఇక్కడే రూపొందుతున్నాయ్

మనదేశంలో ఐఫోన్ తయారీ సామర్థ్యాల విస్తరణపై టెక్ దిగ్గజం యాపిల్ దృష్టి పెట్టింది. మన దేశంలోనే సాధ్యమైనన్ని విడిభాగాలు సమీకరించడం ద్వారా, సరఫరా వ్యవస్థను వేగంగా విస్తరిస్తోంది. ఐఫోన్ల తయారీకి అవసరమైన యంత్రాలనూ దేశీయంగానే సమకూర్చుకుంటున్నట్లు సమాచారం. మనదేశంలో ఐఫోన్ ప్లాంట్లలో ఉన్న తన ఇంజినీర్లను చైనా వెనక్కి పిలిపించింది. ఈ నేపథ్యంలో, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని.. ఐఫోన్ తయారీకి అవసరమైన యంత్రాలనూ భారత్‌లోనే సమీకరించడంపై యాపిల్ దృష్టిపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో ఫోన్ తయారీ యంత్రాలను దాదాపు 35 కంపెనీ ఉత్పత్తి చేస్తున్నాయి. ఇందులో సగం కంపెనీలు గత 20-24 నెలలుగా యాపిల్ కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించాయి. భారత్‌లో తయారవుతున్న ఐఫోన్ల కోసం విడిభాగాల సమీకరణనూ దేశీయంగా యాపిల్ పెంచుతోంది. 2-3 ఏళ్లలో చైనా ఉత్పత్తి స్థాయికి భారత్ చేరాలన్నది యాపిల్ ప్రణాళికగా చెబుతున్నారు.ఈ కంపెనీల నుంచి: టైటన్ ఇంజినీరింగ్ అండ్ ఆటోమేషన్, జ్యోతి సీఎన్‌సీ ఆటోమేషన్, భారత్ ఫోర్జ్, విప్రో వంటి ప్రధాన సంస్థలు యాపిల్‌కు పరికరాలను సరఫరా చేస్తున్నాయి. భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న చైనాయేతర సంస్థలు సహా మరికొన్ని చిన్న కంపెనీలు యాపిల్‌కు సేవలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే 2-3 ఏళ్లలో ఈ భాగస్వాముల సంఖ్యను గణనీయంగా పెంచాలని యాపిల్ సన్నాహాలు చేస్తోంది. శాంసంగ్ 'ఏఐహోమ్' ఆవిష్కరణ ముంబయి: శాంసంగ్ తన స్మార్ట్ అప్లయెన్సెస్, డివైజెస్, సేవల కోసం 'ఏఐ హోమ్'ను ఆవిష్కరించింది. మంగళవారమిక్కడి జియో వరల్డ్ ప్లాజాలో తన ఏఐ సామర్థ్యాలను ప్రదర్శించింది. ఏఐని, డివైజ్ పోర్ట్‌ఫోలియోను ఒక దగ్గరికి చేర్చడం కోసం ఏఐహోమ్‌ను తీసుకొచ్చినట్లు తెలిపింది. వినియోగదారులు ఇంట్లోకి రాగానే లైట్లు వెలగడం, ఏసీ టెంపరేచర్‌ను సర్దుబాటు చేయడం మొదలుకుని వాషింగ్ మెషీన్‌కు సిఫారసులు చేసేలా ఈ వ్యవస్థను రూపొందించారు.



## 'పహల్గాం' ఘటనపై వ్యాఖ్యలు..

# సూర్యకుమార్‌కు ఐసీసీ హెచ్చరిక

: ఆసియా కప్ 2025)లో భాగంగా పాకిస్థాన్‌ను తొలి మ్యాచ్‌లో ఓడించిన అనంతరం ఆ విజయాన్ని పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అంకితం ఇస్తున్నట్లు టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో అతడికి ఐసీసీ హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. రిచీ రిచర్డ్సన్ ఆధ్వర్యంలో ఐసీసీ నిర్వహించిన విచారణకు బీసీసీఐ ప్రతినిధులతో కలిసి సూర్యకుమార్ హాజరైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతడికి జరిమానా లేదా డీమెరిట్ పాయింట్ విధించే అవకాశం ఉందని పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయిపహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ తో మ్యాచ్‌ను భారత్ బహిష్కరించాలనే డిమాండ్ల నడుమ తొలి మ్యాచ్ జరిగింది. టీమ్‌ఇండియా ఏడు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. దాయాది జట్టు నిర్దేశించిన 128 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలోనే ఛేదించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్ సందర్భంగా, మ్యాచ్ అనంతరం పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాతో సూర్యకుమార్ కరచాలనం చేయలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడుతూ.. ఈ విజయాన్ని పహల్గాం ఉగ్రదాడి బాధితులు, సాయుధ బలగాలకు అంకితమిస్తున్నట్లు చెప్పాడువారంలో వన్డే ప్రపంచకప్.. భారత జట్టుకు బిగ్ షాక'పహల్గాం ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇదే సరైన సందర్భమని భావిస్తున్నాను. బాధిత కుటుంబాలకు మా సంఘీభావం తెలియజేస్తున్నాం. ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాం. మనందరికీ వారు స్ఫూర్తినిస్తూనే ఉంటారు. అవకాశం దొరికినప్పుడల్లా వారి ముఖాల్లో చిరునవ్వు ఉండే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తూనే ఉంటాం" అని సూర్యకుమార్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన ఐసీసీ.. అతడిపై చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

# కరుణ్ నాయర్ ఔట్



దుబాయ్: వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యుల జట్టులో స్పీడ్‌స్టర్ బుమ్రా కూడా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో ఆశించినంతగా రాణించలేకపోయిన కరుణ్ నాయర్ తన స్థానం కోల్పోయాడు. అతడి స్థానాన్ని తన సొంత రాష్ట్రం కర్ణాటకకే చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ భర్తీ చేశాడు. అభిమన్యు ఈశ్వరన్‌కు ఈసారి అవకాశం దక్కలేదు. రిషబ్ పంత్ గాయంతో దూరం కావడంతో జడేజాను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ధ్రువ్ జురెల్.. రెండో వికెట్‌కీపర్‌గా తమిళనాడుకు చెందిన జగదీశన్ ఎంపికయ్యాడు. పంత్ గాయం వల్ల ఈ వికెట్‌కీపర్ బ్యాటర్ ఇంగ్లాండ్‌లో అయిదో టెస్టుకు ఎంపికైనా ఆడే అవకాశం దక్కలేదు

# గిల్ డిప్యూటీగా రవీంద్ర జడేజా..

## విండీస్‌తో టెస్టు సిరీస్‌కు టీమ్‌ఇండియా ఇదే

%ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్‌లో భారత్ (%×చీణ జం ఔ×%) తొలిసారి స్వదేశంలో టెస్టు సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్‌తో అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 14 వరకు రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా దుబాయ్ వేదికగా ఆసియా కప్‌లో తలపడుతోంది. అక్కడే భారత టెస్టు జట్టుసారథి శుభ్‌మన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సమావేశం నిర్వహించారు. అనంతరం టీమ్‌ఇండియా స్క్వాడ్‌ను ప్రకటించారు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో గాయపడిన రిషభ్ పంత్‌కు బదులు ఎన్.జగదీశన్‌కు ఛాన్స్ వచ్చింది. అలాగే గిల్‌కు డిప్యూటీగా రవీంద్ర జడేజాను నియమించింది.


ఆ ఇద్దరు ఔట్

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో ఆడిన కరుణ్ నాయర్, శార్దూల్ ఠాకూర్‌ను సెలక్షన్ కమిటీ పక్కన పెట్టింది. ఆ పర్యటనలో వీరిద్దరి నుంచి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఏదీ రాలేదు. కరుణ్ నాయర్ బదులు దేవదత్ పడిక్కల్ జట్టులోకి వచ్చాడు. దేశవాళీలో అదరగొట్టిన జగదీశన్‌కు ఛాన్స్ దక్కింది. రిషభ్ పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్‌కు బ్యాకప్ కీపర్ అయ్యాడు. భారత పేసర్ మహ్మద్ షమీ పునరాగమనంపై అగార్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇషాన్ కిషన్ భవితవ్యంపైనా స్పందించాడు."నితీశ్ కుమార్ రెడ్డి గత సిరీస్‌లో చాలా అద్భుతంగా ఆడాడు. అతడికి మరిన్ని ఛాన్స్‌లు ఇస్తే మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. అతడిపై భారీగానే అంచనాలు పెట్టుకున్నాం. ఇషాన్ కిషన్‌ను మేం భారత్ %ూ% తరఫున ఎంపిక చేసే సమయంలో ఫిట్‌గా లేడు. ఇప్పుడు ఓకే. అయితే, దేశవాళీలో మరిన్ని మ్యాచులు ఆడితే బాగుంటుందనే ఉద్దేశంతో తీసుకోలేదు. బుమ్రా వర్క్‌లోడ్‌పై ఫిజియోలతో చర్చించాం. ఏదైనా సరే జట్టే తొలి ప్రాధాన్యం. తప్పకుండా బుమ్రా అద్భుతంగా రాణిస్తాడనే నమ్మకం ఉంది. రెండు టెస్టులకూ అందుబాటులో ఉంటాడు. షమీ ఫిట్‌నెస్‌పై మాకు ఇంకా అప్‌డేట్ రాలేదు. భారత్ తరఫున మరింత క్రికెట్ ఆడే సత్తా అతడిలో ఉంది. కరుణ్ నాయర్ నుంచి మేం చాలా ఆశించాం. కానీ, అతడు అంచనాలను అందుకోలేకపోయాడు. పడిక్కల్ ఆస్ట్రేలియాలో బాగానే ఆడాడు. ధర్మశాలలో ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ కొట్టాడు. తప్పకుండా అదే ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నాం" అని అగార్కర్ వెల్లడించాడు.

భారత స్క్వాడ్ ఇదే

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదుత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్, జగదీశన్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్

వెస్టిండీస్: కెవ్లాన్ అండర్సన్, బ్రాండన్ కింగ్, అలిక్ అథనాజ్, తాగెనరైన్ చంద్రపాల్, జాన్ క్యాంప్‌బెల్, జస్టిన్ గ్రీవ్స్, రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), టెవిన్ ఇమ్లాచ్, షై హోప్,



### బంగ్లాదేశ్ ఓటమి..

## ఆసియా కప్ ఫైనల్‌కు పాకిస్థాన్




దుబాయ్: ఆసియా కప్ 2025లో బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్ 4 మ్యాచ్‌లో పాక్ 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాక్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరగనున్న టైటిల్ పోరులో భారత్‌తో పాక్ తలపడనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని పాక్ కాపాడుకుంది. 20 ఓవర్లలో బంగ్లా 9 వికెట్ల నష్టానికి 124 పరుగులకు పరిమితమైంది. షమీమ్ హుస్సేన్ (30) టాప్ స్కోరర్. సైఫ్ హసన్ (18), రిషాద్ (16లి), నురుల్ (16), మెహదీ హసన్ (11), తంజిమ్ (10) పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 3, హారిస్ రవూఫ్ 3, సైమ్ అయూబ్ 2, మహ్మద్ నవాజ్ ఒక వికెట్ తీశారు.తొలుత పాక్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. మహ్మద్ హారిస్ (31) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మహ్మద్ నవాజ్ (25), సల్మాన్ అఘా (19), షాహీన్ అఫ్రిది (19), ఫకర్ జమాన్ (13), ఫహీమ్ అష్రఫ్ (14లి) పరుగులు చేశారు. సైమ్ అయూబ్ డకౌట్ కాగా.. సాహిబ్‌జాదా ఫర్హాన్ (4), హుస్సేన్ తలాత్ (3) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ 3, రిషాద్ హొుస్సేన్ 2, మెహిదీ హసన్ 2, ముస్తాఫిజుర్ రెహమాన్ ఒక వికెట్ పడగొట్టారు.

# ఆటకు తగ్గట్లుగా మెరుగయ్యాం: సాత్విక్- చిరాగ్



దిల్లీ: బ్యాడ్మింటన్ ఆటలో వేగం పెరిగిపోయిందని.. అందుకు తగ్గట్లుగా మెరుగయ్యామని భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి అన్నారు. గత 16 నెలల్లో శైలి, సర్వీస్ వైవిధ్యాలపై దృష్టిసారించడం వల్లే పుంజుకోగలిగామని తెలిపారు. నిరుడు గాయాలు, అనారోగ్యంతో ఇబ్బందిపడిన సాత్విక్, చిరాగ్.. ఈ ఏడాది అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. పారిస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన భారత క్రీడాకారులు.. . కాని డిఫెన్స్‌లో కాస్త మెరుగవ్వాలి. కీలక సమయాల్లో ప్రశాంతంగా, దృఢంగా ఉండాల్సినప్పుడు డిఫెన్స్‌కు బదులు అటాకింగ్ చేస్తున్నాం. ఒత్తిడిలో మంచి డిఫెన్స్ ఆడలిగితే మరింత ముందుకు వెళ్లగలం. ర్యాలీలతో ఆటను ప్రారంభిస్తున్నాం. మ్యాచ్ వేడెక్కగానే అటాకింగ్ ఆడుతున్నాం. కాబట్టి ఒత్తిడిలో డిఫెన్స్‌ను మెరుగుపరుచుకోవడం కీలకం" అని సాత్విక్ తెలిపాడు. "కోచ్ టాన్ కిమ్ హెర్ (మలేసియా) సూచన మేరకు సర్వీస్‌లో మార్పులు చేసుకున్నాం. ఒకరు సర్వ్ చేయగానే మరొకరు ముందు కోర్టులోకి వెళ్లి ప్రత్యర్థిని ఎదుర్కొంటాడు. గత రెండు, మూడు టోర్నీల్లో ఈ వ్యూహం బాగా పనిచేసింది. నిరుటితో పోల్చుకుంటే గత కొన్ని టోర్నీల్లో సర్వీస్ చాలా మెరుగైంది. ఆటలో బాగా వేగం పెరిగింది.

# ఈ కథ మలుపు తిరుగుతుందా?




జూన్ 25 1983.. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు. దేశంలో క్రికెట్ విప్లవానికి పునాది పడిన దినం. సంచలన ప్రదర్శనతో కపిల్ డెవిల్స్ ఆ రోజు వన్డే ప్రపంచకప్‌ను సొంతం చేసుకోవడంతో భారత క్రికెట్ ముఖ చిత్రమే మారిపోయింది. తమ కథను మలుపు తిప్పే అలాంటి గొప్ప సందర్భం కోసమే ఎప్పట్నుంచో ఎదురు చూస్తోంది భారత మహిళల జట్టు. కానీ అవకాశం అందినట్లే అంది చేజారుతోంది. మరి ఈసారైనా కథ మారుతుందా? కల నెరవేరుతుందా?వాళ్లు ఆడేదే అప్పుడప్పుడూ. అప్పుడు కూడా స్టేడియాలు ఖాళీ. స్పాన్సర్‌షిప్‌ల ఊసే ఉండేది కాదు. మ్యాచ్ ఫీజులు నామమాత్రం. పేరుకు అంతర్జాతీయ క్రికెటర్లు వసతి, ప్రయాణ ఖర్చులకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి! అలాంటి స్థితి నుంచి దేశంలో మహిళల క్రికెట్ ఎంతో ఎదిగింది. బీసీసీఐ గొడుగు కిందికి వచ్చాక పురుషులతో సమానంగా వారికి మ్యాచ్ ఫీజులు అందుతున్నాయి. స్పాన్సర్‌షిప్‌లకు లోటు లేదు. వాళ్లాడుతుంటే చూసేందుకు జనాలూ బాగానే వస్తున్నారు. ఇలా ఎన్ని మార్పులు చూసినప్పటికీ.. పురుషుల క్రికెట్‌తో పోలిస్తే అమ్మాయిల ఆట కింది స్థాయిలోనే ఉంటోంది. ప్రపంచ క్రికెట్‌పై భారత అమ్మాయిలు బలమైన ముద్ర వేయలేకపోతున్నారు. తమ ఆధిపత్యాన్ని చాటలేకపోతున్నారు. మహిళల క్రికెట్‌ను ఓ గొప్ప మలుపు తిప్పే సందర్భం కోసం నిరీక్షణ కొనసాగుతూనే ఉంది. అది ప్రపంచకప్ విజయంతోనే సాధ్యం అన్నది స్పష్టం. దీని కోసం దశాబ్దాలుగా భారత జట్లు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. కానీ ఫలితం ఉండట్లేదు. 1973 నుంచి మొదలుపెడితే మహిళల క్రికెట్లో ఇప్పటిదాకా 12 వన్డే ప్రపంచకప్‌లు జరిగాయి. టీ20 ఫార్మాట్లో జరిగిన ప్రపంచకప్‌లు 9. కానీ ఒక్కసారీ భారత అమ్మాయిలు విజేతగా నిలవలేదు. పురుషుల జట్టు వన్డేల్లో రెండు, టీ20ల్లో రెండు చొప్పున ప్రపంచకప్‌లు సాధించింది. ప్రపంచ మేటి జట్లలో ఒకటిగా కొనసాగుతోంది. కానీ మహిళల జట్టు మాత్రం ఆ ఒక్క విజయం కోసం ఎదురు చూస్తూనే ఉందిఆ రెండుసార్లు..: మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు రెండుసార్లు ఫైనల్ చేరింది. కానీ కప్పు గెలవలేకపోయింది. 2005లో దిగ్గజ క్రికెటర్ మిథాలి రాజ్ సారథ్యంలో పెద్దగా అంచనాల్లేకుండా బరిలోకి దిగిన మహిళల జట్టు ఫైనల్ చేరింది. కానీ బలమైన ఆస్ట్రేలియా చేతిలో 98 పరుగుల తేడాతో ఓడిపోయింది. 2017లో భారత్‌కు మెరుగైన అవకాశాలే కనిపించాయి. హర్మన్‌ప్రీత్ సంచలన ఇన్నింగ్స్ (171 నాటౌట్)తో సెమీస్‌లో ఏకంగా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్ చేరింది భారత్. కానీ తుది పోరులో బాగానే పోరాడినప్పటికీ.. 9 పరుగుల స్వల్ప తేడాతో ఇంగ్లాండ్ చేతిలో ఓటమి తప్పలేదు. హర్మన్‌ప్రీత్ తుది పోరులోనూ అర్ధశతకంతో జట్టును గెలిపించడానికి గట్టిగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈసారి హర్మన్ నాయకత్వంలోనే భారత జట్టు ప్రపంచకప్ వేటకు సిద్ధమైందిమరి ఈసారి?: ఇప్పటిదాకా ప్రపంచకప్ బరిలో నిలిచిన అన్ని జట్ల కంటే ఈసారి ఆడుతున్న జట్టు మెరుగు అన్నది విశ్లేషకుల అభిప్రాయం. బ్యాటింగ్, బౌలింగ్‌లో జట్టు సమతూకంతో కనిపిస్తోంది. హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, దీప్తి శర్మ, రిచా ఘోష్, రేణుక సింగ్ లాంటి మ్యాచ్ విన్నర్లు అందుబాటులో ఉన్నారు. ఇటీవలి ఫామ్ కూడా బాగుంది. భీకర ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో జట్టు సత్తా చాటింది. కంగారూల చరిత్రలోనే అతి పెద్ద వన్డే ఓటమిని మిగిల్చింది హర్మన్‌ప్రీత్ సేన. సిరీస్ ఓడినప్పటికీ.. కంగారూలకు దీటుగా స్పందించి, తన బలాన్ని చాటింది. సొంతగడ్డపై ప్రపంచకప్ ఆడుతుండటం జనం వచ్చేవారు కాదు. ఇప్పుడు ఇండియా మ్యాచ్‌లకు స్టేడియాలు నిండుగా కనిపిస్తే ఆశ్చర్యం లేదు. జట్టు మెరుగ్గా ఉంది. అభిమానుల అండా ఉంటుంది. ఆత్మవిశ్వాసంతో ఆడితే కల నెరవేర్చుకోవడం కష్టమేమీ కాదు. మరి నవంబరు 2న అద్భుతం ఆవిష్కృతమవుతుందా? ఈసారి మహిళల క్రికెట్ కథ మలుపు తిరుగుతుందా?

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# హాట్ ఫోజులతో చెమటలు పట్టిస్తున్న జాన్వీ కపూర్!



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా సాంప్రదాయ దుస్తులతో మెరిసింది. జాన్వీ కపూర్ లేటెస్ట్ లుక్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఈ ఫోటోలు పంచుకోవడంతోపాటు అభిమానులకు నవరాత్రి శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. జాన్వీ కపూర్ నుండి రాబోయే తాజా మూవీ 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి'.. ఈ సినిమా చిత్ర యూనిట్ తో కలిసి జాన్వీ కపూర్ దిగిన కొన్ని అద్భుతమైన ఫోటోలని తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ ఫోటోలలో జాన్వీ కపూర్ తో పాటు చిత్రయూనిట్ అందరూ ట్రెడిషనల్ డ్రెస్సులు వేసుకొని కనిపించారు. అలాగే ఈ ఫోటోకి క్యాప్షన్ గా "నవరాత్రి శుభాకాంక్షలు" అంటూ రాసుకోచ్చింసాంప్రదాయమైన దుస్తులు ధరించిన జాన్వీ కపూర్ ఆ లుక్ లో చాలా అద్భుతంగా కనిపించింది.. సాంప్రదాయ దుస్తుల్లో కూడా హార్ట్ ఫోజులు ఇచ్చింది అంటూ కొంతమంది ఫాలోవర్స్ కామెంట్లు చేస్తున్నారు. తాజాగా తన రాబోయే మూవీ సన్నీ సంస్కారీకి తులసి కుమారి అనే మూవీ ప్రమోషన్స్ లో భాగంగా అహ్మదాబాద్ లో జరిగిన నవరాత్రి వేడుకల్లో పాల్గొని సినిమాకి ప్రత్యేక ప్రమోషన్స్ చేసుకుంది. అంతేకాకుండా గుజరాత్ లోని ప్రజలతో కలిసి గర్బా స్టెప్పులు వేసి అక్కడున్న అభిమానులను ఆశ్చర్యపరిచింది. అలా ఓ రకంగా సంస్కృతిని పాటించడంతోపాటు తన సినిమాకి ప్రమోషన్ కూడా చేసుకుంది జాన్వీ కపూర్.. ప్రస్తుతం జాన్వీ కపూర్ కి సంబంధించిన ఈ ఫోటోలు,వీడియోలు నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు జాన్వీ కపూర్ లుక్ కి ఫిదా అవుతున్నారు.సన్నీ సంస్కరీ కి తులసి కుమారి సినిమా విషయానికి వస్తే.. శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు.



## చిన్న సినిమాకు పోటీగా వెళ్లి దెబ్బతిన్న అనుపమ్ ఖేర్.. ట్విస్ట్ ఏంటంటే?

బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్.. ఈ నటుడికి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎందుకంటే ఈయన పేరుకే బాలీవుడ్ నటుడు కానీ దేశ వ్యాప్తంగా అన్ని ఇండస్ట్రీలలో పేరున్న నటుడు. భాషతో సంబంధం లేకుండా ఈయన ప్రతి ఒక్క ఇండస్ట్రీలో సుపరిచితులు. అలాగే ఈయన తెలుగులో నిఖిల్ నటించిన కార్తికేయ-2 సినిమాతో ఎంట్రీ ఇచ్చారు.. 40 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఈయన తన ఇన్నేళ్ల సినీ కెరియర్లో ఎన్నో ఇబ్బందులను, ఒడిదుడుకులను ఎదుర్కొని సినిమాల్లో రాణించారు. అయితే ఈయన సినిమాల్లో నటుడిగా సక్సెస్ అయ్యారు కానీ డైరెక్టర్ గా ఆయన చేసిన రెండు సినిమాలు 'తన్వి ది గ్రేట్'.. ఈ సినిమా ఎన్నో అంచనాలతో వచ్చింది. భారీ తారాగణంతో తెరకెక్కింది. కానీ చివరికి ఓ బ్లాక్ బస్టర్ సినిమా వల్ల అసలు తన్వీ ది గ్రేట్ సినిమా రిలీజ్ అయింది అనే విషయాన్ని కూడా ఎవరు పట్టించుకోలేదు. ఇక అసలు విషయం ఏమిటంటే.. ఈ మధ్యకాలంలో బాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'సైయారా' సినిమా అందరూ చూసే ఉంటారు.

## ఆ టాలీవుడ్ హీరో వల్లే సాధ్యం.. డాన్స్ పెర్ఫార్మన్స్ పై తమన్నా కామెంట్స్!

అల్లు అర్జున్ ని డాన్స్ లో బీట్ చేసేవారు ఎవరు లేరు అంటారు ఆయన అభిమానులు. అల్లు అర్జున్ డాన్స్ మూమెంట్స్ ప్రతి ఒక్క సినిమాలో చాలా అద్భుతంగా ఉంటాయి. ఎంతోమంది ఈయన డ్యాన్స్ చూసే అభిమానులుగా మారతారు.అయితే అలాంటి అల్లు అర్జున్ కారణంగానే తాను కూడా డ్యాన్స్ లో పర్ఫెక్షన్ నేర్చుకున్నాను అంటోంది ఓ హీరోయిన్. ఆమె ఎవరో కాదు తమన్నా.. రీసెంట్ గా తమన్నా పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే తనకి డ్యాన్స్ ఇంత పర్ఫెక్ట్ గా రావడానికి కారణం అల్లు అర్జున్ అంటూ తాజా ఇంటర్వ్యూలో బయటపెట్టింతమన్నా ఇటీవల తాను నటించిన 'డు యూ వన్నా పార్ట్నర్' అనే వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను అల్లు అర్జున్ కారణంగానే బద్రీనాథ్ సినిమా చేసే సమయంలో అల్లు అర్జున్ నన్ను చాలా ఎంకరేజ్ చేశాడు.

## సోషల్ మీడియాలో ఆలియాపై వ్యతిరేకత.. ఏమైందంటే?



సినీ సెలబ్రిటీలు అప్పుడప్పుడు బహిరంగంగా చేసే ప్రకటనలు అభిమానులలో కూడా తీవ్ర వ్యతిరేకతను కలిగిస్తున్నాయి అనడంలో సందేహం లేదు. ఈ క్రమంలోనే ఆలియా భట్ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఆమెపై వ్యతిరేకతను కలిగిస్తున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. మిలన్ లో జరిగిన గూచీ స్ప్రింగ్/సమ్మర్ 2026 ఫ్యాషన్ షో సందర్భంగా ఆల్ఫా మూవీని తన మొదటి యాక్షన్ మూవీగా అభివర్ణించిన నేపథ్యంలో ఇప్పుడు నెట్టింట ఈమెపై విమర్శలు గుప్పిస్తున్నారగూచీ గ్లోబల్ అంబాసిడర్ గా ఈ కార్యక్రమానికి హాజరైన ఆలియా భట్.. తన చిత్రం 'ఆల్ఫా' ప్రాజెక్టు పట్ల తనకున్న ఉత్సాహం అలాగే భయం గురించి మాట్లాడింది.

## క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న సమంత



%సమంత రూత్ ప్రభు.. 'ఏమాయ చేసావే' సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది.అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది.ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతుంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో సమంత క్యూట్ లుక్ కి చాలా మంది ఫిదా అవుతున్నారుమునపటి సమంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్ గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. కానీ ఇప్పుడిప్పుడే మళ్ళీ తన అందంపై కాన్సెంట్రేట్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫోటోస్ తో సమంత మునపటి లుక్ లోకి మారిపోయింది అని కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్. ఈ ఫొటోస్ లో సమంత పెట్టుకున్న వాచ్ అట్రాక్టివ్ గా కనిపిస్తోంది.ప్రత్యేకమైన ట్రాపేజ్డ్ ఆకారంతో ఉండే పియాజెట్ యొక్క సిక్స్టీ జువెలరీ వాచ్ ని సమంత తన చేతికి పెట్టుకుంది. దీని కాస్ట్ దాదాపు 30 లక్షలకు పైగానే ఉంటుందని తెలుస్తోంది. అలా సమంత లుక్ లో అన్నింటికంటే హైలైట్ గా ఆమె చేతికి పెట్టుకున్న వాచ్ నిలిచింది.సమంత పర్సనల్ విషయానికి వస్తే..ఈ మధ్యకాలంలో తరచూ తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో కలిసి తిరుగుతూ కనిపిస్తోంది. అయితే అతను తన బాయ్ ఫ్రెండ్ అని అఫీషియల్ గా చెప్పడం లేదు.కానీ సమయం దొరికితే చాలు రాజ్ నిడిమోరుతో కలిసి టూర్లు, వెకేషన్ లకు వెళ్లడమే కాకుండా ఈ మధ్యకాలంలో ఒకే ఇంట్లో ఉంటున్నట్టు తెలుస్తోంది. రీసెంట్గా సమంత , రాజ్ ఇద్దరు కలిసి ఒకే జిమ్ నుండి బయటికి వచ్చిన వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. త్వరలోనే రాజ్ నిడిమోరు, సమంతల రెండో పెళ్లి జరగబోతుంది అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.




Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811*